స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 84 | బుధవారం, 12 ఆగస్టు, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 84 | WEDNESDAY, AUGUST 12, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |

## 3.43 కోట్ల మందికి 'స్మార్ట్' ఆహార భద్రత

- ఆగస్టు 15న సంగారెడ్డి నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ
- రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో ఏకకాలంలో కార్యక్రమాలు
- 1.06 కోట్ల కార్డులు.. ప్రతి లబ్దిదారుడికి నెలకు 6 కిలోల ఉచిత సన్నబియ్యం
- 2025 జనవరి 26నుంచి కొత్తగా 16.32 లక్షల ఆహార భద్రత కార్డులు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

2 లో..

## పాతబస్తీ మెట్రో పనుల్లో
# వేగం పెంచాలి

- టెండర్ ప్రక్రియ త్వరగా మొదలుపెట్టాలి
- పెండింగ్ భూసేకరణ పనులు త్వరగా పూర్తి
- మెట్రో రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం
- గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు అంతర్జాతీయ ప్రమాణాలతో ఉండాలి
- ఉన్నతాధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశం





హైదరాబాద్, ఆగస్టు 11 (వార్త వేదిక సూర్య): హైదరాబాద్ పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మెట్రో ఫేజ్‌2 పనుల్లో వేగం పెంచాలని దిశానిర్దేశంచేశారు. ఎంజీబీఎస్ ' చాంద్రాయణగుట్ట మెట్రో కారిడార్‌పై కీలక నిర్ణయాలు తీసుకున్నామని పేర్కొన్నారు. 7.5 కిలో మీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. మెట్రో పనులకు వీలైనంత త్వరగా టెండర్ పక్రియ ప్రారంభించాలని సూచించారు. పాతబస్తీ మెట్రో పనులపై సంబంధిత అధికారులతో సీఎం మంగళవారం సవిక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. మెట్రో రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు కొనుగోలు చేయాలని సూచించారు. ప్రస్తుత టెక్నాలజీపై ఢిల్లీ మెట్రో సలహాలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. డిసెంబర్‌లో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత సమ్మిట్ పెట్టుబడులపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ నిర్వహణకు ప్లాన్ చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. వివిధ రంగాల్లో గుర్తింపు పొందిన ప్రముఖులను సన్మానించాలని సూచించారు. గత ఏడాది మిగతా 2లో..

### ప్రతి విద్యార్థికి ప్రపంచస్థాయి విద్య

- యంగ్ ఇండియా స్కూల్స్ లక్ష్యం
- 'ఎక్స్' వేదికగా సీఎం రేవంత్ వెల్లడి



2 లో..





# ప్రజల భాగస్వామ్యంతో పార్టనర్స్ ఇన్‌నేషన్ బిల్డింగ్

- అధికారులు, ఉద్యోగులు కూడా భాగస్వామ్యం కావాలి
- వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు సహకరించాలి
- వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి, ఆగస్టు 11 (వార్త వేదిక సూర్య): ప్రజల భాగస్వామ్యంతో పార్టనర్స్ ఇన్‌నేషన్ బిల్డింగ్ సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖల పనితీరుపై మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు సీఎస్ సాయిప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, ప్రజలు అంతా భాగస్వామ్యం కావాలని మార్గనిర్దేశర చేశారు. ప్రతి ఉద్యోగి, ప్రతి అధికారి వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు సహకరించాలని సీఎం సూచించారు. గుంతలు పడిన రోడ్లను వెంటనే మరమ్మతులు చేపట్టేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తమ ప్రభుత్వం మంచి పని చేస్తే ప్రజలు ఇన్‌వాల్వ్ అవుతారనడానికి భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవానికి వచ్చిన స్పందనే నిదర్శనమని తెలిపారు. అలాగే వాస్తవాలను ప్రజలకు వివరిస్తే... మిగతా 2లో..

### ఎల్‌నినోతో వర్షాభావ పరిస్థితులు

- 15% వృద్ధిరేటు సాధించేలా సమగ్ర కార్యాచరణ
- ప్రజలపై ధరల భారం పడకుండా చూడాలి: సీఎం

2 లో..

## 22ఏ భూములపై
# ఆందోళన వద్దు

- చట్టపరంగా అర్హులందరికీ న్యాయం చేస్తాం
- వచ్చిన దరఖాస్తుల్లో సరైన వాటిని యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలి
- భూముల క్రమబద్ధీకరణ ఉత్తర్వులు, ప్రొసీడింగ్స్, మెమోలనను 14లోగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి
- సబ్ రిజిస్ట్రార్లకు విచక్షణాధికారాలను నియంత్రించాలి
- ఆన్‌లైన్‌లో ఉన్న వివరాల మేరకే నిర్ణయాలు
- ఉన్నతాధికారులతో సమావేశంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 11 (వార్త వేదిక సూర్య): నిషేధిత ఆస్తుల పిఓబి / 22ఎ జాబితాలో ఉన్న భూములకు సంబంధించి ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని, చట్టబద్ధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. కొత్తగా ఎలాంటి మిగతా 2లో..



## ముఖ్యమంత్రి సోదరుడికి
# రూ.200 కోట్ల భూమి

- ఎనుముల కొండల్‌రెడ్డి కంపెనీకి 5 ఎకరాల భూమి కేటాయింపు
- రేవంత్ షెల్ కంపెనీల బాగోతం త్వరలోనే బయటపెడతాం
- గవర్నర్‌ను కలుస్తాం.. అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం
- సిఎం సోదరులంతా పెద్దపెద్ద కంపెనీ ఓనర్లు
- తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



హైదరాబాద్, ఆగస్ట్ 11 (వార్త వేదిక సూర్య): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరులంతా పెద్ద పెద్ద కంపెనీలకు యజమానులవుతున్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఒక్క ఉద్యోగి కూడా లేకుండా కొత్తకొత్త కంపెనీలు ఏర్పాటుచేస్తున్నారని విమర్శించారు. సీఎం సోదరులు చిన్నచిన్న ఇంటి అడ్రస్‌లతో పెద్దపెద్ద కంపెనీలు రిజిస్ట్రేషన్ చేయించారు. అలాంటి ఊరుపేరు లేని కంపెనీలకు రాష్ట్రప్రభుత్వం రూ.200 కోట్ల విలువైన 5 ఎకరాల భూమి కేటాయించింది. అనుముల కొండల్‌రెడ్డి టెసరాక్ కంపెనీ ఛైర్మన్ అని లింక్‌డిన్ ప్రొఫైల్‌లో పెట్టుకున్నారు. సీఎం మరో సోదరుడు జగదీశ్‌రెడ్డి కాంట్రాక్టులు మిగతా 2లో..

## ఆ సంస్థతో సీఎం సోదరుడికి
# సంబంధం లేదు

- భూ కేటాయింపుల్లో అక్రమాలు జరగలేదు
- నిబంధనల మేరకే సంస్థకు భూ కేటాయింపులు
- కెటిఆర్ ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదు
- పరిశ్రమలు రాకుండా అడ్డుపడుతున్న ప్రతిపక్షం
- గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూకేటాయింపులపైనా చర్చ
- మీడియాతో మంత్రి శ్రీధర్ బాబు చిట్‌చాట్



హైదరాబాద్, ఆగస్ట్ 11 (వార్త వేదిక సూర్య): టెసరాట్ సంస్థకు భూ కేటాయింపుల అంశంపె బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని తెలంగాణ ఐటి మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సీఎం సోదరులకు భూ కేటాయింపులు చేశారంటూ ఆయన అవాస్తవాలు మాట్లాడుతున్నారని ఆక్షేపించారు. విడియాతో చిట్‌చాట్‌లో శ్రీధర్‌బాబు మాట్లాడారు. బీఆరఎస్ హయాంలో ఎకరం రూ.90లక్షలకు ఇస్తే.. మేం రూ.కోటిన్నరకు ఇచ్చాం. బోర్డు డిసైడ్ చేసిన దానికంటే రూపాయి కూడా తక్కువకు ఇవ్వలేదు. 32 మంది దరఖాస్తు చేసుకుంటే అందులో ఒకటి టెసరాట్ కంపెనీ. నిబంధనల ప్రకారమే కేటాయింపులు జరిగాయి. ఆ సంస్థతో సీఎం రేవంత్ సోదరులకు సంబంధం లేదు. సోషల్ విడియా పోస్టుల ఆధారంగా ఆయన మిగతా 2లో..







## పార్లమెంటులో
# అదే ప్రతిష్టంభన

- లోక్‌సభలో విపక్ష ఎంపిల ఆందోళన
- సభను వాయిదా వేసిన స్పీకర్ ఓం బిర్లా
- పార్లమెంట్ ఆవరణలో అధికార, విపక్ష ఎంపిల పరస్పర నినాదాలు

న్యూఢిల్లీ, ఆగస్ట్ 11: పార్లమెంట్ వర్షాకాల సమావేశాల చివరి దశలో అధికార, విపక్షాల మధ్య ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. లోక్‌సభలో మంగళవారం మళ్లీ గందరగోళం చెలరేగింది. చర్చలో పాల్గొనాలని, సభను సజావుగా నడిపేలా సహకరించాలని విపక్ష సభ్యులకు పదేపదే స్పీకర్ ఓం బిర్లా విన్నవించారు. అయితే విపక్ష సభ్యులు పోడియంలోకి దూసుకుని వచ్చి తమ ఆందోళనలను కొనసాగించారు. మరోవైపు లోక్‌సభలో చర్చలు జరుగుతుండగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష సభ్యులు ప్లకార్డులు ప్రదర్శించడంతో స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్థవంతమైన చర్చలు జరపాలని హితవు పలికారు. దీంతో స్పీకర్ తొలుత సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. ప్రతిపక్షాల నినాదాల మధ్య సభ నేటికి వాయిదా పడింది. మంగళవారం పార్లమెంట్ ద్వారం వద్ద విపక్ష ఎంపీలు నిరసనలు చేపట్టారు. ఢిల్లీలో విద్యార్థుల నిరసనలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభకు వచ్చి సమాధానం చెప్పాలంటూ విపక్ష ఎంపీలు నినాదాలు చేశారు. మిగతా 2లో..



### ఇన్‌స్టా వేదికగా ప్రధాని మోడీ పోస్ట్

## సగర్వంగా
# హర్ ఘర్ తిరంగా

న్యూఢిల్లీ: భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీమంగళవారం ఓ వీడియో పోస్టు చేశారు. ఆగస్టు 15న జెండా పండుగను ప్రజలంతా సగర్వంగా నిర్వహించుకోవాలని ప్రధాని పిలుపునిచ్చారు. దేశ ప్రజలంతా 'హర్ ఘర్ త్రివర్ణ' ప్రచారంలో చురుకుగా పాల్గొనాలని కోరారు. స్వాతంత్ర్య సమర యోధులకు ఘనంగా నివాళులర్పించాలని మోదీ విజ్ఞప్తి చేశారు. మిగతా 2లో..

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY సంపుటి:2 | సంచిక: 84 బుధవారం 12 ఆగస్టు, 2026



# 3.43 కోట్ల మందికి 'స్మార్ట్' ఆహార భద్రత

హైదరాబాద్, ఆగస్ట్ 11 (వార్త వేదిక సూర్య):

తెలంగాణలో ఆహార భద్రతకు ఇక 'స్మార్ట్' రూపం రానుంది. రాష్ట్రవ్యాప్తంగా 3.43 కోట్ల మంది లబ్ధిదారులకు సంబంధించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి స్వాతంత్ర్య దినోత్సవమైన ఆగస్టు 15న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారు. సంగారెడ్డిలో జరిగే రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఈ ప్రక్రియను లాంఛనంగా ప్రారంభించనుండగా, అదే రోజు రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాల్లో ఏకకాలంలో పంపిణీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ఏర్పాట్లపై మంగళవారం పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ రోహిత్ సింగ్ తదితర ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తోనూ మాట్లాడి ముఖ్యమంత్రి పర్యటన, బహిరంగ సభ ఏర్పాట్లపై దిశానిర్దేశర చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం 1,06,28,092 ఆహార భద్రత కార్డుల ద్వారా 3.43 కోట్ల మంది లబ్ధిదారులు ఆహార భద్రత పరిధిలో ఉన్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రతి అర్హుడైన లబ్ధిదారుడికి నెలకు ఆరు కిలోల సన్నబియ్యాన్ని ఉచితంగా ప్రభుత్వం అందిస్తోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ప్రవేశంతో ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, సామర్థ్యం, లబ్ధిదారుల సౌలభ్యం మరింత పెరుగుతాయని చెప్పారు. 2025 జనవరి 26 నుంచి ఇప్పటి వరకు 16,32,810 కొత్త ఆహార భద్రత కార్డులను జారీ చేసి, వాటి ద్వారా 61,08,544 మంది లబ్ధిదారులకు ఆహార భద్రత కల్పించినట్లు మంత్రి వెల్లడించారు. ఆగస్టు 2026 నాటికి రాష్ట్రంలో మొత్తం ఆహార భద్రత కార్డుల సంఖ్య 1.06 కోట్లకు చేరిందన్నారు. తెలంగాణలో ఆహార భద్రత కార్యక్రమం ఏ స్థాయిలో కొనసాగుతోందో ఇందుకు ప్రభుత్వం చేస్తున్న వ్యయమే నిదర్శనమన్నారు. రేషన్ బియ్యం కోసం ఏటా సుమారు రూ.14 వేల కోట్లు, రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు మరో రూ.20 వేల కోట్ల వరకు ప్రభుత్వం వెచ్చిస్తోందని తెలిపారు. సంగారెడ్డి కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల తరలింపు, సీటింగ్, భద్రత, కార్డుల పంపిణీతో పాటు ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని ముందుగానే పకడ్బందీగా ప్రణాళిక చేయాలన్నారు. కార్యక్రమానికి సంబంధించిన మినిట్‌టు'మినిట్ షెడ్యూల్ సిద్ధం చేసి నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. మాజంలోని వివిధ వర్గాలకు ప్రాతినిధ్యం వహించే వాస్తవ లబ్ధిదారులను గుర్తించి ముఖ్యమంత్రి చేతుల విదుగా స్మార్ట్ రేషన్ కార్డులు అందించాలని చెప్పారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా కార్డుల పంపిణీలో లబ్ధిదారుల గుర్తింపును ధ్రువీకరించి, పూర్తి పారదర్శకతతో కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిగిలిన జిల్లాల్లో నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి కలెక్టర్లకు స్పష్టమైన మార్గదర్శకాలు పంపాలని, అవసరమైన వ్యయంపై ముందుగానే స్పష్టత ఇవ్వాలని పౌర సరఫరాల శాఖ అధికారులకు సూచించారు. తెలంగాణలో 1.06 కోట్ల ఆహార భద్రత కార్డుల ద్వారా 3.43 కోట్ల మంది ప్రజలకు ఆహార భద్రత కల్పిస్తున్నాం. ప్రతి అర్హుడికి నెలకు ఆరు కిలోల సన్నబియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నాం. ఇంత భారీ సంక్షేమ కార్యక్రమాన్ని మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా లబ్ధిదారుడి చెంతకు తీసుకెళ్లడమే స్మార్ట్ రేషన్ కార్డుల లక్ష్యం' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ ఆహార భద్రత కార్యక్రమం విస్తృతిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి అధికారులను ఆదేశించారు. 1.06 కోట్ల కార్డులు?3.43 కోట్ల లబ్ధిదారులు?ఉచిత సన్నబియ్యం వంటి కీలక అంశాలతో ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ విడియాతో పాటు షార్ట్ వీడియోలు, రీల్స్ ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి, సంగారెడ్డి రాష్ట్రస్థాయి కార్యక్రమంతో పాటు 33 జిల్లాల్లో జరిగే పంపిణీ కార్యక్రమాలను క్రమశిక్షణతో, పారదర్శకంగా, నిర్వహించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

# పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలి

(మొదటి పేజీ తరువాయి)

పెట్టుబడులు, పురోగతిపై పూర్తి వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. పెట్టుబడుల్లో మరింత పురోగతికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

### గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు అంతర్జాతీయ ప్రమాణాలతో ఉండాలి

తెలంగాణలో పెట్టుబడులను మరింతగా ఆకర్షించేలా డిసెంబర్‌లో నిర్వహించ తలపెట్టిన ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ సన్నద్ధతపై ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. వ్యాపార రంగంలోని వివిధ సెక్టార్లలో గుర్తింపు పొందిన ప్రముఖులను సమ్మిట్‌లో సన్మానించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. తెలంగాణలో పెట్టుబడులను ఆకర్షించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో సమ్మిట్ ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. గత ఏడాది నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ ద్వారా రాష్టానికి వచ్చిన పెట్టుబడులు, వాటి పురోగతికి సంబంధించిన పూర్తి వివరాలను నివేదించాలని ఆదేశించారు. పెట్టుబడుల్లో మరింత పురోగతి సాధించేందుకు అవసరమైన ప్రణాళికలను తయారు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు , ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సలహాదారులు రామకృష్ణారావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### ప్రతి విద్యార్థికి ప్రపంచస్థాయి విద్య

తెలంగాణ యంగ్ ఇండియా ఇంటిగ్రేట్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోషల్ విడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రతి విద్యార్థికీ ప్రపంచ స్థాయి విద్యను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలో అత్యాధునిక వసతులతో ఈ విద్యాలయాలు నిర్మితమవుతున్నాయని సీఎం వెల్లడించారు. 'భవనాలు నిర్మించడం సులభమే.. కానీ కలలకు పునాదులు వేయాలంటే ప్రభుత్వానికి సంకల్పం ఉండాలి. ఆ సంకల్పంతోనే తెలంగాణలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ వేగంగా రూపుదిద్దుకుంటున్నాయి. ఆర్థిక, సామాజిక అసమానతలకు ముగింపు పలుకుతూ.. కులం, మతం, ప్రాంతం, కుటుంబ నేపథ్యం అనే గీతలను చెరిపేస్తూ.. ప్రతి చిన్నారికి ప్రపంచ స్థాయి విద్యను అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం. ప్రతి నియోజకవర్గంలో అత్యాధునిక వసతులతో నిర్మితమవుతున్న ఈ విద్యాలయాలు.. పేద కుటుంబాల పిల్లలను రేపటి శాస్త్రవేత్తలుగా, పరిపాలకులుగా, పారిశ్రామికవేత్తలుగా, నవభారత నిర్మాతలుగా తీర్చిదిద్దే జ్ఞాన మందిరాలుగా నిలవబోతున్నాయి. పేద పిల్లల కలలకు చిరునామాగా... తెలంగాణ మోడల్‌కు ప్రతీకగా... యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తరతరాల భవిష్యత్తును మార్చబోతున్నాయి' అంటూ ఎక్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి పోస్ట్ చేశారు.

# 22ఏ భూములపై ఆందోళన వద్దు

(మొదటి పేజీ తరువాయి)

భూములను తమ ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చలేదని, గత ప్రభుత్వం నుంచి కొనసాగుతున్న చట్టపరమైన సాంకేతిక చిక్కులను పరిష్కరించి బాధితులకు ఊరట కలిగిస్తామని స్పష్టం చేశారు. భూముల రెగ్యులరైజ్‌కు సంబంధించి ప్రభుత్వం ఇప్పటివరకు జారీ చేసిన జీవోలు, ఉత్తర్వులు, మెమోలు, భూసేకరణ ప్రొసీడింగ్స్, లే'అవుట్ల అనుమతులు తదితర వివరాలతో కూడిన అన్ని డాక్యుమెంట్లను ఈనెల 14వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. తద్వారా ఫోర్జరీ డాక్యుమెంట్లకు చెక్ పెట్టవచ్చని రిజిస్ట్రేషన్ సమయంలో సబ్ రిజిస్ట్రార్‌లకు స్పష్టత వస్తుందని, ఏది బోగస్ డాక్యుమెంట్, ఏది నిజమైన డాక్యుమెంట్ అనేదానిపై సూపర్ చెక్ చేసుకోవడానికి వీలుకలుగుతుందన్నారు. మరింత పారదర్శకత కోసం పహానీలు కూడా సబ్ రిజిస్ట్రార్‌కు ఆక్సెస్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వచ్చిన దరఖాస్తుల్లో ఏది నిజమో కాదో అన్నది యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని కలెక్టర్లకు సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలు, సూచనలకు అనుగుణంగా ప్రజా కోణంలో ఆలోచించి కలెక్టర్లు నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. ఈ విషయంలో కలెక్టర్లు మరింత క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలోహైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి కలెక్టర్లు, జిల్లా సబ్‌రిజిస్ట్రార్లతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. 22ఎకు సంబంధించి ప్రజావాణితో పాటు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లకు, సబ్ రిజిస్ట్రార్లకు జిల్లాల వారీగా వచ్చిన దరఖాస్తులు ఎన్ని, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో కూలంకషంగా చర్చించారు. సమస్య వచ్చినపుడు పరిష్కరించేదానికన్నా సమస్య రాకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉందన్నారు. పిఓబి దరఖాస్తులకు సంబంధించి కేస్‌బై కేస్ ప్రతి రోజూ సమీక్షించాలి. 22ఎ పేరిట ఉద్దేశపూర్వకంగా పేదోడికి అర్హులకు అన్యాయం చేసే విధంగా వ్యవహరిస్తే ఊరుకునేదిలేదు. సబ్ రిజిస్ట్రార్లకు విచక్షణాధికారాలు ఉండకూడదని అదనపు అధికారాలు వద్దని ఈ విషయంపై గతంలోనే చాలా స్పష్టత ఇచ్చాను. ఆన్‌లైన్‌లో ఏది ఉంటే దానికి ఆమోదం తెలిపేవరకే వారి అధికారాలను పరిమితం చేయాలని అధికారులను ఆదేశిస్తున్నాను. ప్రభుత్వ ఆస్తులను కాపాడే విషయంలో ఏమాత్రం రాజీపడే ప్రసక్తేలేదు. ఏ చిన్న తప్పుచేసినా క్షమించేదిలేదు, కఠిన చర్యలు తీసుకుంటానని అన్నారు. ఏదైనా సమస్య ఉంటే జిల్లా సబ్ రిజిస్ట్రార్‌లు కలెక్టర్ దృష్టికిగాని ఐజీ దృష్టికిగాని తీసుకురావాలి. పిఓబీ జాబితాలో ఉన్న ఆస్తుల రిజిస్ట్రేషన్‌లను గుడ్డిగా తిరస్కరించకుండా మదు రోజుల సమయం తీసుకొని ఎందుకు తిరస్కరించవలసి వస్తుందన్న వివరాలను తెలియజేయాలి. పిఓబీకి సంబంధించి వచ్చిన ప్రతి దరఖాస్తును ఇకనుండి తహశీల్దార్‌కు పంపకుండా నేరుగా కలెక్టర్‌కే పంపించాలి. కలెక్టర్ నుండి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ నుండి కలెక్టర్ మధ్యనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరగాలి, గతంలో నాన్ అగ్రికల్చర్, అగ్రికల్చర్, పీఓబీ జాబితాలు వేర్వేరుగా ఉండేవి. వీటిని సవిక్రుతం చేయడం వలన సబ్ రిజిస్ట్రార్ పరిశీలనలో కొన్ని ఆస్తులు, నిషేధిత జాబితాలో ఉన్నట్లు కనిపిస్తున్నందున మొత్తం రిజిస్ట్రేషన్ ఆపుతున్నారని ఫిర్యాదుల వస్తున్నాయి. తాజాగా అప్‌లోడ్ చేస్తున్న సమాచారంతో సరిపోల్చుకొని నిర్ణయాలు తీసుకోవాలన్నారు. నాలుగు జిల్లాల పరిధిలోని సబ్ రిజిస్ట్రార్ లతో సమావేశం నిర్వహించి ఉన్నత స్థాయి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వారికి తెలియజేసి తక్షణం అమలుచేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖ ఐ.జి. ని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ సెక్రెటరీ డి.ఎస్. లోకేశ్ కుమార్, స్టాంప్స్ / రిజిస్టేషన్ ఐ.జి. రాజీవ్ గాంధీ హనుమంత్, ఆయా జిల్లాల కలెక్టర్లు, జిల్లా రిజిస్ట్రార్లు పాల్గొన్నారు.

# సీఎం సోదరుడికి రూ.200 కోట్ల భూమి

(మొదటి పేజీ తరువాయి)

చేసుకుంటున్నారు. సీఎం బామ్మర్ది సృజన్‌రెడ్డికి సింగరేణిలో కాంట్రాక్టు ఇచ్చారని కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ షెల్ కంపెనీల బాగోతాన్ని బయటపెడతామని హెచ్చరించారు.మంగళవారంతెలంగాణ భవన్‌లో విడియాతో కేటీఆర్ మాట్లాడారు. అనుముల కొండల్‌రెడ్డి టెస్రాక్ట్ సంస్థకు ఛైర్మన్‌గా ఉన్నానని ఆయనే చెప్పారని అన్నారు. రేవంత్ బ్రదర్స్ సూటు బూట్లతో కంపెనీలు ఎలా పెట్టారని ప్రశ్నించారు. టెస్రాక్ట్ కంపెనీలో ఒక్క ఎంప్లాsT కూడా లేరని.. లక్ష రూపాయలతో ఆ కంపెనీ పెట్టడం ఎలా సాధ్యమని నిలదీశారు. ఆ కంపెనీకి వేల కోట్ల భూములు ఎలా కేటాయించారని ప్రశ్నించారు. రూ.2వేల కోట్ల విలువ చేసే స్థలాన్ని రూ.7 వేల కోట్లకు కేటాయించారని ప్రస్తావించారు. ఆ కంపెనీకి కొండల్‌రెడ్డికి ఎలాంటి సంబంధం లేదని మంత్రి శ్రీధర్ బాబు ఎలా చెబుతారని నిలదీశారు. శ్రీధర్‌బాబుకి తన శాఖలో ఏం జరుగుతుందో తెలియదా.? లేక సీఎం వత్తిడికి తలొగ్గరా అని ప్రశ్నల వర్షం కురిపించారు. కర్ణాటకలో అక్కడి ప్రభుత్వం సీఎం భార్యకు మడెఎకరాలు కేటాయించడంపై కేసు నమోదైందని తెలిపారు. ముడా స్కాంలో సిద్ధరామయ్య రాజీనామా చేయాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. అనుముల కొండల రెడ్డి టెస్రాక్ట్ సంస్థ కి ఛైర్మన్‌గా ఆయనే పేర్కొన్నారు. కొండల్‌రెడ్డికి సంబంధం లేకుంటే యఎస్ కౌన్సిల్ విటింగ్‌కి ఎలా వెళ్లారని నిలదీశారు. ఈ భూ కేటాయింపులను వదలబోమని వార్నింగ్ ఇచ్చారు. తిరుపతిరెడ్డి ఏ హోదాలో అధికారిక సమావేశాలకు వెళ్తారని ప్రశ్నించారు. ప్రజలకు పట్టాలు ఏ హోదాలో ఇస్తారని నిలదీశారు. రాష్ట్ర గవర్నర్‌నీ కలిసి ఈ విషయంపై విచారణ జరపాలని కోరతామని అన్నారు. 74 లక్షల ఓట్లు తొలగిస్తారనేది ఆందోళనకరమైన విషయమని చెప్పుకొచ్చారు. ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల తర్వాత పార్టీ నేతలు న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అర్హుల ఓట్లు కోల్పోకుండా చూస్తామని అన్నారు. తెలంగాణకు అన్యాయం చేసే జీఆరఎంబీ విటింగ్‌కు రాష్ట్ర ప్రభుత్వం వెళ్తుందా లేదా స్పష్టం చేయాలన్నారు. జలసౌదాలో జరిగే జీఆరఎంబీ అజెండా మార్చుకుంటే జలసౌధను ముట్టడిస్తామని తెలిపారు. పాలమరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌కి జాతీయ హోదా ఇవ్వలేమని కేంద్ర చెప్పినా బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. వరుణ యాగం చేయడం తప్పు కాదు కానీ ప్రభుత్వం చేయాల్సిన పని చేయాలని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఆ సంస్థతో సిఎం సోదరుడికి సంబంధం లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపణలు చేయడం.. ఐదు ఎకరాల్లో రూ.34 కోట్లతో ఏర్పాటయ్యే కంపెనీని రూ.200 కోట్ల సంస్థగా కేటీఆర్ చెప్పడం ఆశ్చర్యంగా ఉందన్నారు. బీఆరఎస్ హయాంలో ముడుపులు తీసుకునే కంపెనీలకు భూములు ఇచ్చారా? తక్కువ ధరకు ఎందుకు ఇచ్చారో కేటీఆర్ సమాధానం చెప్పాలి. విడియాలో వస్తుందని నోటికొచ్చినట్లు మాట్లాడటం సరికాదు. పీఎం ఏక్తామాల్ టెండర్లు పారదర్శకంగా జరిగాయి. పరిశ్రమలు రావొద్దనే హిడెన్ అజెండాతో కేటీఆర్ ఆరోపణలు చేస్తున్నారు. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. నా శాఖలో జరిగే ప్రతి నిర్ణయం నాకు తెలుసు. ఎవరో చెప్తే నేను పనిచేసే రకం కాదు. బీఆరఎస్ హయాంలో లీజుకు ఇచ్చిన భూములను రెగ్యులరైజ్ చేశారు. అప్పుడు కేటీఆర్‌కు తప్పనిపించలేదా అని అన్నారు. బీఆరఎస్ తిరిగి అధికారంలోకి రావడం కలలో మాటని శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు.

# ప్రజల భాగస్వామ్యంతో పార్టనర్స్ ఇన్‌నేషన్ బిల్డింగ్

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వానికి ప్రజలే అండగా నిలుస్తారని.. దీనికి కర్నూలులో డీఎస్సీ'2025 టీచర్లు చేపట్టిన కార్యక్రమమే ప్రత్యక్ష ఉదాహరణ అని సీఎం వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో నెలవారీ ఆర్థిక ప్రగతి నివేదికపై సమీక్షించామని అన్నారు. జులైలో 10.70 శాతం వృద్ధిని నమోదు చేయగలిగామని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం ఇప్పటి నుంచి ఎక్కువగా ఉండనుందని చెప్పారు. ఇప్పుడే అసలు సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని.. వీటిని అధిగమించాలని సీఎం చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు

అమరావతి, ఆగస్టు 11 (వార్త వేదిక సూర్య):

సూపర్ ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ రాష్ట్రం 15శాతం వృద్ధిరేటు సాధించేలా సమగ్ర కార్యాచరణ రూపొందించి, ప్రజలపై ధరల భారం పడకుండా చూడాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రణాళిక విభాగం సమర్పించిన 2026 జులై ఆర్థిక నివేదికను పరిశీలించిన ఆయన, ప్రతి ప్రభుత్వశాఖ అత్యున్నత లక్ష్యాలను చేరుకునేలా వనరుల సమర్థ నిర్వహణ చేపట్టాలని సూచించారు. నీటి లభ్యత, ఉత్పత్తుల విలువ జోడింపుపై జిల్లా, నియోజక వర్గం, మండలాల వారీగా కంటింజెన్సీ ప్రణాళికలు సిద్ధం చేయాలని దిశానిర్దేశర చేశారు. నివేదిక ప్రకారం.. 2025'26 రెండో త్రైమాసికంలో 10.7 శాతం, వాస్తవ వృద్ధిరేటులో 9.9 శాతంతో గత రెండేళ్లుగా జాతీయ సగటు కంటే మెరుగైన ప్రగతిని నమోదు చేసింది. రంగాల వారీగా వ్యవసాయంలో 13.5 శాతం, పారిశ్రామికంలో 10.6 శాతం, సేవల రంగంలో 9.9 శాతం వృద్ధి నమోదైంది. సాంకేతికత అనుసంధానంతో జీఎస్టీ వసూళ్లు 21శాతం పెరిగి రూ.13,282 కోట్లకు, సాధారణ ఎగుమతులు రూ.16,322 కోట్లకు చేరాయి. వీటితో పాటు ఎస్టీపీఐ ఎగుమతులు 32.2శాతం, వాణిజ్య వాహనాల నమోదు 51.6శాతం మేర పెరగ్గా, రూ.2.88 లక్షల కోట్ల మెగా ప్రాజెక్టుల పెట్టుబడుల గ్రౌండింగ్‌లో 75.4 శాతం పురోగతి సాధించినట్లు వెల్లడైంది. ఎల్‌నినో సంక్షోభంలోనూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సానుకూల వృద్ధిని నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. 2025'26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో రాష్ట్రం 10.7 శాతం వృద్ధిరేటు నమోదు చేసినట్లు వెల్లడించారు. వ్యవసాయ రంగంలో 13.5 శాతం, పారిశ్రామిక రంగంలో 10.6 శాతం, సేవల రంగంలో 9.9 శాతం వృద్ధి నమోదైనట్లు అధికారులు తెలిపారు. సాధారణ ఎగుమతుల్లో రూ.16,322 కోట్లతో 10.5 శాతం మేర వృద్ధి నమోదైనట్లు వెల్లడించారు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ కారణంగా జీఎస్టీ పన్ను వసూళ్లు.. 21 శాతం వృద్ధితో రూ.13,282 కోట్లకు చేరిందన్నారు. రూ.2.88 లక్షల కోట్ల భారీ, మెగా ప్రాజెక్టుల గ్రౌండింగ్, రూ.60 వేల కోట్ల ఎంఎసఎంఈ ప్రాజెక్టులతో 73.6 శాతం వృద్ధి నమోదైనట్లు తెలిపారు. ఎల్‌నినో కారణంగా ఈ సీజన్‌కు రాష్ట్రవ్యాప్తంగా 51.8 శాతం మేర లోటు వర్షపాతం నమోదైందన్నారు. 2023'24లో రియల్ జీఎస్డీపీ 6.5 శాతంగా ఉంటే 2025'26 ఏడాదికి 9.9 శాతానికి పెరిగినట్లు తెలిపారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని అధికారులు పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖ నిర్దేశిరచిన లక్ష్యాలను చేరుకునేలా అందుబాటులో ఉన్న వనరుల నిర్వహణ చేపట్టాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు. అలాగే, సామాన్య ప్రజలపై అదనపు ధరల భారం పడకుండా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల్లోనూ వృద్ధి లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. ఎల్‌నినో సంక్షోభం నేపథ్యంలో నీటి లభ్యత, ఉత్పత్తుల విలువ జోడింపుపై సూచనాత్మక కంటిజెన్సీ ప్రణాళిక చేయాలన్నారు. జిల్లా, నియోజకవర్గం, మండలాల వారీగా ప్రణాళికల విడుదల ద్వారా లక్ష్య సాధన సులువవుతుందని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు.

# సగర్వంగా హర్ ఘర్ తిరంగా

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఆగస్టు 15ని గర్వంగా జరుపుకోండి, స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించండి, వికసిత్ భారత్ కోసం ప్రతిజ్ఞ చేయండి. హర్ ఘర్ తిరంగా, ఘర్ ఘర్ తిరంగా, హర్ మన్ తిరంగా' అని ఆయన పేర్కొన్నారు. అలాగే, ప్రతి ఇంటిలోనూ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని మోదీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఓ వేడుకలా నిర్వహించాలని కోరారు. త్రివర్ణ పతాకం మనకు గర్వకారణమని, దేశం కోసం ఎల్లప్పుడూ సేవలందించేందుకు అది నిరంతరం స్ఫూర్తినిస్తుందని ప్రధాని చెప్పుకొచ్చారు. ఈసారి హర్ ఘర్ తిరంగా ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొని, భారత్ నిర్మాణానికి దోహదపడాలని ఆకాంక్షించారు. అలాగే, ఈ ఏడాది వందేమాతరం జాతీయ గీతం ఇతివృత్తంగా వేడుకలు నిర్వహించనున్నట్లు మోదీ పేర్కొన్నారు.

# జనగణమన తరహాలో వందేమాతరం

### చట్టపరమైన రక్షణ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ: భారత జాతీయ గీతం 'జన గణ మన' తరహాలోనే 'వందేమాతరం'కు కూడా ఇకపై చట్టపరమైన రక్షణ లభించనుంది. 'ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్స్ టు నేషనల్ హానర్ బిల్లు'కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఆమోదం తెలిపారు. దీంతో ఈ బిల్లు చట్టంగా మారింది. 1971 నాటి బిల్లులోని సెక్షన్ 3ను సవరించడం ద్వారా 'వందేమాతరం'ను కూడా చట్టం పరిధిలోకి తీసుకొచ్చారు. జాతీయ గీతాన్ని అడ్డుకోవడం లేదా దాని గౌరవాన్ని భంగపరిచేలా వ్యవహరించడంపై చట్టపరమైన చర్యలకు అవకాశం ఉంటుంది. అయితే అదే స్థాయిలో వందేమాతరానికి ఇప్పటివరకు ప్రత్యేక రక్షణ లేదు. తాజా సవరణ వందేమాతరానికి కూడా చట్ట పరమైన రక్షణ కల్పించింది.రిత్త చట్టం ప్రకారం 'వందేమాతరం' గానం జరుగుతున్న సమయంలో ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం లేదా ఆ గానం చేస్తున్న సమహానికి అంతరాయం కలిగించడం శిక్షార్హమైన నేరం. దీనికి మదేళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉంటుంది. వందేమాతరానికి చట్టపరమైన రక్షణ కల్పించే సవరణ బిల్లును పార్లమెంట్ గత నెలలో ఆమోదించింది. అనంతరం రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించారు. రాష్ట్రపతి ముర్ము సంతకం చేయడంతో బిల్లు ఇప్పుడు అధికారిక చట్టంగా అమల్లోకి వచ్చింది.

# పార్లమెంటులో అదే ప్రతిష్టంభన

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థుల ఆందోళనపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సోమవారం హామీ ఇచ్చారు. విద్యార్థుల ఆందోళనపై జరిగే చర్చకు హోం మంత్రి అమిత్ షా సమాధానమిస్తారని, అయితే ప్రతిపక్షాలు ప్రభుత్వ సమాధానాన్ని శాంతియుతంగా వినవలసి ఉంటుందని రిజిజు అన్నారు. కాగా, జార్ఖండ్‌లో ఉద్యోగార్థులపై పోలీసుల చర్య, అయోధ్య రామమందిర విరాళాల అపహరణకు నిరసనగా అధికార, విపక్ష ఎంపీలు నిరసనలు చేపట్టారు. పార్లమెంట్ ప్రధాన ద్వారం వద్ద ఎన్డీయే, విపక్ష ఎంపీలు పోటాపోటీగా నినాదాలు చేశారు. జార్ఖండ్‌లో విద్యార్థుల నిరసనలపై చర్చ నుంచి కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ పారిపోతున్నారని ఎన్డీయే ఎంపీలు ఆరోపించారు . ఢిల్లీలో జులై 20న జరిగిన నిరసనలపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా జవాబుదారీతనం వహించాలని విపక్ష ఎంపీలు డిమాండ్ చేశారు. కాగా, విపక్షాల ఆందోళనల నేపథ్యంలో సభను బుధవారానికి వాయిదా వేశారు. అధికార, విపక్షాల నిరసనలతో పార్లమెంట్ ప్రాంగణంలో కొంతసేపు గందరగోళం నెలకొంది. ఇరువర్గాల పోటాపోటీ నిరసనలతో పార్లమెంట్ ఆవరణలో గందరగోళం నెలకొంది. వర్షాకాల సమావేశాలు మొదలైనప్పటి నుంచి పార్లమెంట్‌లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. సమావేశాలు తుదిదశకు చేరుకుంటుండటంతో.. అధికార విపక్షాల మధ్య రాజకీయ పంతం మరింత పెరిగింది. జంతర్‌మంతర్ వద్ద విద్యార్థుల ఆందోళనలు, పోలీసు చర్యపై విపక్షాలు కోరినట్లుగా... హోంమంత్రి అమిత్‌షా సభలో సమాధానం ఇవ్వటానికి సిద్ధమని కేంద్రం సోమవారం ప్రకటించగా... ఊరికే ప్రసంగాలు కాదు... మేం అడిగిన ప్రశ్నలకే సమాధానం ఇవ్వాలంటూ కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ మెలిక పెట్టారు.

# సంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆటోను ట్యాంకర్ ఢీకొన్న ఘటనలో ఏడుగురు మృతి
- మరో ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

సంగారెడ్డి, ఆగస్ట్ 11 (వార్త వేదిక సూర్య):

సంగారెడ్డి జిల్లాలో రెండు ఘోర రోడ్డు ప్రమాదాల్లో మొత్తం 9మంది దుర్మరణం చెందారు. ఈ రెండు వేర్వేరు ప్రమాదాలు జిల్లాలో జరగడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. జహీరాబాద్ మండలం సత్వార్ వద్ద ఆటోను ట్యాంకర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం పాలవగా.. మరో ఐదుగురికి తీవ్రగాయాలయ్యాయి. వీరంతా కర్ణాటకలోని బీదర్ జిల్లా రాజగిరికి చెందిన వ్యవసాయ కూలీలుగా గుర్తించారు. క్షతగాత్రులను జహీరాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కర్ణాటక రాష్ట్రం హుమనాబాద్ నుంచి జహీరాబాద్ వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రతిరోజు కూలి పని కోసం జహీరాబాద్ చుట్టు పక్కల ప్రాంతాలకు కూలీలు వస్తూ ఉంటారు. ఆటోలో మొత్తం 14 మంది ఉన్నట్లు సమాచారం. ఆయిల్ ట్యాంకర్ హైదరాబాద్ వైపు నుంచి కర్ణాటకకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులు కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లాలోని రాజగిరికి చెందినవారిగా గుర్తించారు. సమాచారం అందగానే పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలోనే జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. కోహిర్ మండలం వెంకటాపూర్ కూడలి సమీపంలో 65వ నంబరు జాతీయ రహదారిపై ఓ కారు రోడ్డు డివైడర్ పైనుంచి అవతల వైపు ఎగిరి పడింది. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా.. నాలుగు వాహనాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.



# రంగారెడ్డి

# సొంత ఖర్చులతో బోనాల ఏర్పాట్లు పూర్తి చేసిన సింగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి

**ఘట్‌కేసర్ ఆగస్టు 11 (వార్త వేదిక సూర్య ) :**

ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని పోచారం డివిజన్లో ఈ ఆదివారం 16వ తేదీ బోనాల ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది.అన్నోజిగూడలని ప్రసిద్ధ ఎర్ర పోచమ్మ, నల్ల పోచమ్మ దేవాలయం, శ్రీ మహంకాళి దేవాలయంతో పాటు రాజీవ్ గృహకల్ప కాలనీలోని నల్ల పోచమ్మ, ఎల్లమ్మ దేవాలయాల్లో ఆధ్యాత్మిక వాతావరణంలో ఈ వేడుకలు జరగనున్నాయి. ఈ ఏడాది పరిధిలోని అన్ని గుళ్లకు సంబంధించి బోనాల మహోత్సవ ఖర్చులను రేవంత్ అన్న టీమ్ సభ్యులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి తన సొంత నిధులతో భరిస్తూ, ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు.

అన్నోజిగూడ, రాజీవ్ గృహకల్ప లోని అన్ని దేవాలయాల ఉత్సవాలకు కావలసిన సామగ్రి, అలంకరణలు, అన్నదానాలు మరియు ఇతర ఖర్చులన్నింటినీ శ్రీకాంత్ రెడ్డి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భరిస్తున్నారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగిన ఈ ఉత్సవాలకు భారీ ఎత్తున నిధులు వెచ్చించి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయడం అభినందనీయమని కమిటీ ప్రతినిధులు కొనియాడారు.



## ఎంఎస్ఎంఈల బలోపేతానికి కొత్త చట్ట సవరణలు

## సవరణ బిల్లుకు లోక్సభ ఆమోదం

### సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి చట్టానికి అనుగుణంగా సవరణలు

### సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి కార్యాలయ సంయుక్త సంచాలకులు సి. శివ శేషగిరి రావు

### సి. శివ శేషగిరి రావు

**కూకట్‌పల్లి, ఆగస్టు 11 (వార్త వేదిక సూర్య) :**

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి చట్టం--రెండువేల ఇరవై ఆరు సవరణ బిల్లుకు లోక్‌సభ ఆగస్టు ఏడో తేదీన ఆమోదం తెలిపింది. అంతకుముందు ఆగస్టు మూడో తేదీన రాజ్యసభ బిల్లును ఆమోదించింది. రెండువేల ఆరులో అమల్లోకి వచ్చిన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి చట్టానికి ఇరవై ఏళ్లు పూర్తైన నేపథ్యంలో ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా ఈ సవరణలు చేపట్టారు. మీడియాతో మాట్లాడుతూ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి కార్యాలయ సంయుక్త సంచాలకులు సి. శివ శేషగిరి రావు మాట్లాడుతూ, ఈ రంగానికి బలమైన చట్టపరమైన వ్యవస్థను కల్పించడం, వ్యాపార నిర్వహణను సులభతరం చేయడం, ఆలస్య చెల్లింపుల సమస్యలను పరిష్కరించడం, వివాదాలను వేగంగా పరిష్కరించడం వంటి లక్ష్యాలతో చట్టంలో సవరణలు చేసినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల నుంచి కొనుగోలు చేసిన వస్తువులు, సేవలకు సంబంధించిన బిల్లుల చెల్లింపులను వాణిజ్య బిల్లుల తగ్గింపు వేదిక ద్వారా నిర్వహించేలా నిబంధనలు తీసుకువచ్చినట్లు శివ శేషగిరి రావు వివరించారు. దీనివల్ల సంస్థలకు నగదు ప్రవాహం మెరుగుపడి, సకాలంలో చెల్లింపులు అందే అవకాశం ఉంటుందని అన్నారు.

అదేవిధంగా సూక్ష్మ, చిన్న సంస్థల సౌకర్యార్థం సూక్ష్మ, చిన్న సంస్థల సదుపాయ మండళ్ల సంఖ్యను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. చిన్న సంస్థలకు సంబంధించిన వివాదాలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడంతో పాటు, కొన్ని నిబంధనలను నేరపరమైన శిక్షల పరిధి నుంచి తొలగించి, హెచ్చరికలు, దశలవారీగా పౌర జరిమానాలు విధించే విధానాన్ని తీసుకురావడం ద్వారా వ్యాపార నిర్వహణను మరింత సులభతరం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఉద్యమ్ వేదికలో నమోదైన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు రెండువేల ఇరవై మూడు ఏప్రిల్‌లో ఒక కోటి అరవై ఐదు లక్షల నుంచి ప్రస్తుతం తొమ్మిది కోట్ల పదహారు లక్షలకు పెరిగాయని శివ శేషగిరి రావు తెలిపారు. ఈ రంగం నలభై కోట్లకు పైగా ప్రజలకు ఉపాధి కల్పిస్తూ భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తోందన్నారు. వికసిత్ భారత్--రెండువేల నలభై ఏడు లక్ష్య సాధనలో బలమైన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు దశ్రత్, ఎన్. సుమతి, గుళషన్ సింగ్ బిస్ట్, గురుస్వామి, నవీన్ కుమార్, దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న బిఆర్ఎస్ నాయకులు - రాజేష్

**సికింద్రాబాద్, ఆగస్టు 11(వార్త వేదిక సూర్య)**

ఆషాఢ మాసం సందర్భంగా బోనాల ఉత్సవాలు పురస్కరించుకొని బౌద్ధనగర్ డివిజన్ నల్ల పోచమ్మ ప్రెసిడెంట్ జల సాయి యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ నాయకులు రాజేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికి ఆ యొక్క అమ్మవారి ఆశీస్సుల ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయి కుమార్, విజయ్, కోట శ్రీను, భరత్, అషు, నాని, మహేష్, తదితరులు పాల్గొన్నారు

## పటాన్‌చెరు నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్‌గా జీవరత్నం ఏకగ్రీవ ఎన్నిక

### - జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమానికి కృషి చేస్తా: జీవరత్నం

**సంగారెడ్డి, వార్త వేదిక ఆగస్టు 11:**



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టి యు డబ్ల్యూ జే (ఐజేయు) పటాన్‌చెరు నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్‌గా జర్నలిస్ట్ జీవరత్నం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం, హక్కుల పరిరక్షణే లక్ష్యంగా పనిచేస్తున్న టి యు డబ్ల్యూ జే (ఐజేయు) లో జీవరత్నానికి కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల పలువురు జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే (ఐజేయు) రాష్ట్ర నాయకులు ఫైజల్, జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, జనరల్ సెక్రటరీ అనిల్ కుమార్, నియోజకవర్గ అధ్యక్షుడు పత్తి నరసింహ తదితరులు పాల్గొని జీవరత్నాన్ని అభినందించారు. ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జీవరత్నాన్ని ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా జీవరత్నం మాట్లాడుతూ తనపై నమ్మకంతో పటాన్‌చెరు నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులతో పాటు సహచర జర్నలిస్టులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను పదవిగా కాకుండా జర్నలిస్టులకు సేవ చేసే అవకాశంగా భావిస్తున్నానన్నారు.

రాష్ట్ర నాయకులు ఫైజల్, జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, జనరల్ సెక్రటరీ అనిల్ కుమార్, నియోజకవర్గ అధ్యక్షుడు పత్తి నరసింహ తదితర నాయకుల సహకారంతో సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జీవరత్నం వైస్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం సంతోషకరమన్నారు. జర్నలిస్టుల సమస్యలపై అవగాహన కలిగి, సహచరులతో సత్సంబంధాలు కొనసాగిస్తున్న జీవరత్నం తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తారనే నమ్మకం ఉందన్నారు. ఆయన ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మరింత కృషి జరుగుతుందని ఆకాంక్షించారు.

జీవరత్నం ఎన్నిక పట్ల పలువురు జర్నలిస్టులు, టి యు డబ్ల్యూ జే (ఐజేయు) నాయకులు అభినందనలు తెలుపుతూ, ఆయన పదవీకాలం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.

## జాతీయ ఐక్యతకు చాటుతూ బిజెపి పార్టీ బైక్ ర్యాలీ

### మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక

**సికింద్రాబాద్, ఆగస్టు 11(వార్త వేదిక సూర్య)**



మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక అధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా అభియాన్‌లో భాగంగా జనతా పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. డివిజన్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డివిజన్ కార్యాలయం నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ వెస్ట్ మారేడ్పల్లి, ఈస్ట్ మారేడ్పల్లి, అంబేద్కర్ నగర్, రెజిమెంటల్ బజార్, పాట్ మార్కెట్, మోండా మార్కెట్, శివాజీనగర్, సెకండ్ బజార్ మీదుగా కొనసాగి కుమ్మరిగూడలో ముగిసింది. దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటుతూ నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండాలతో ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. హర్ ఘర్ తిరంగా అభియాన్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జిత్తు, జనరల్ సెక్రటరీలు సుభాష్, హరిప్రసాద్, గణేష్, సీనియర్ నాయకులు రాజగోపాల్, వీరయ్య, ఇట్లా శ్రీనివాస్, రాజ్, సాయి, రాహుల్‌తో పాటు మహిళా మోర్చా బృందం, పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# పోస్టల్ సమస్యలపైన పెమ్మసాని చంద్రశేఖర్ కు తెలంగాణ ఎంపీల బృందం వినతి



**సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య ఆగస్టు 11:**

తెలంగాణ సర్కిల్లో జరుగుతున్న పోస్టల్ డివిజనల్ నిర్మాణ సమీక్షపై వ్యక్తిగత జోక్యాన్ని కోరుతు మెదక్ ఎంపీ రఘునందన్ రావు అధ్యక్షతన నలుగురు తెలంగాణ ఎంపీల బృందం కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్కి వినతి పత్రం సమర్పించారు.

తెలంగాణ పోస్టల్ సర్కిల్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా వరంగల్ కేంద్రంగా కొత్త వరంగల్ రీజియన్ ఏర్పాటు చేయడంతో పాటు, కొత్తగూడెం, మంచిర్యాల, వికారాబాద్ పోస్టల్ డివిజన్లను ఏర్పాటు చేసి, వాటి మాతృ డివిజన్లను విభజించాలని కోరుతూ కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కి తెలంగాణ బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, గోడం నగేష్ తో కలిసి మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు పోస్టల్ ప్రధాన డిమాండ్లు సమస్యలను వివరించారు.దీనిలో భాగంగా నల్గొండ సూర్యాపేట డివిజన్ల విలీనం, సంగారెడ్డి డివిజన్ ను జేటీఎస్ కేడర్ కు అప్ గ్రేడ్ చేసి, దాని ప్రధాన కార్యాలయాన్ని సంగారెడ్డి నుండి పటాన్ చేరు కు మార్చాలన్న చీఫ్ పోస్ట్మాస్టర్ జనరల్ ప్రతిపాదన సమంజసం కాదు. సంగారెడ్డి వర్క్లోడ్ (2.1) ఇప్పటికే విభజనను సమర్థిస్తోందే తప్ప, ప్రధాన కార్యాలయ మార్పును కాదు. సికింద్రాబాద్ వర్క్లోడ్ (3.7) రెండు కొత్త డివిజన్ల ఏర్పాటును సమర్థిస్తుండగా, సర్కిల్ బదులుగా తాండూరు, వికారాబాద్లను సంగారెడ్డికి జోడించాలని ప్రతిపాదిస్తోంది. ఇది భారాన్ని తగ్గించడం కాక కేవలం బదిలీ చేయడమే.

జిల్లా కేంద్రం నుండి ప్రధాన కార్యాలయాన్ని తరలించడానికి ఎలాంటి కార్యాచరణ సమర్థన లేదు.

పోస్టల్ శాఖ స్వంత వర్క్లోడ్ నిబంధనల (ఎస్ ఐ యూ ప్రమాణం 0.9) ఆధారంగా కింది ప్రతిపాదనలను ఈ సమీక్షలో చేర్చాలని కోరుతున్నారు.ఖమ్మం డివిజన్ విభజన --- కొత్తగూడెం డివిజన్ ఏర్పాటు:

ఖమ్మం డివిజన్ (వర్క్లోడ్ 2.74, పోస్టాఫీసులు (818), సబ్-డివిజన్లు 10) సర్కిల్లోనే అతిపెద్దది. కొత్తగూడెం, ఏలేశ్వరం, మనుగూరు, పాల్వంచ, భద్రాచలం నార్త్ సబ్-డివిజన్లతో కొత్తగూడెం డివిజన్ ను ఏర్పాటు చేయాలి.ఆదిలాబాద్ డివిజన్ విభజన --- మంచిర్యాల డివిజన్ ఏర్పాటు:

ఆదిలాబాద్ డివిజన్ (వర్క్లోడ్ 2.21, నాలుగు జిల్లాల విస్తీర్ణం) విస్తారమైనది. మంచిర్యాల, కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలతో మంచిర్యాల డివిజన్ను ఏర్పాటు చేయాలి; ఆదిలాబాద్-నిర్మల్ జిల్లాలు ఆదిలాబాద్ హెడ్ పోస్టాఫీసు పరిధిలో కొనసాగాలి.సికింద్రాబాద్ డివిజన్ విభజన --- వికారాబాద్ డివిజన్ ఏర్పాటు:

సర్కిల్లో అత్యధిక వర్క్లోడ్ (3.70) కలిగిన సికింద్రాబాద్ డివిజన్ నుండి వికారాబాద్, తాండూరు, పరిసర సబ్-డివిజన్లతో వికారాబాద్ డివిజన్ను ఏర్పాటు చేయాలి. వరంగల్లో నూతన పోస్టల్ రీజియన్: 3.99 కోట్ల జనాభాకు తెలంగాణ సర్కిల్లో కేవలం 2 రీజియన్లు, 16 డివిజన్లు మాత్రమే ఉన్నాయి --- కేరళ (3 రీజియన్లు/24 డివిజన్లు/3.53 కోట్లు), ఒడిశా (3 రీజియన్లు/22 డివిజన్లు/4.69 కోట్లు) కంటే తక్కువ. అవశేష ఆంధ్రప్రదేశ్కు 4వ రీజియన్ లభించనుండగా, ఉమ్మడి ఏపీ జనాభాలో 42% వాటా కలిగిన తెలంగాణకు, రాష్ట్రంలో రెండో అతిపెద్ద పట్టణ కేంద్రమైన వరంగల్ ప్రధాన కేంద్రంగా 3వ రీజియన్ న్యాయబద్ధం. ఇందులో వరంగల్, హనుమకొండ, ఖమ్మం, కొత్తగూడెం, పెద్దపల్లి, కరీంనగర్, మంచిర్యాల డివిజన్లు గా ఉంటే ప్రజలకు తపాలా మెరుగైన సేవలు అందగలవు.

## నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

### - ఉద్యోగ సంఘాల నాయకుల పిలుపు

**సంగారెడ్డి, వార్త వేదిక సూర్య ఆగస్టు 11:**

సంగారెడ్డి జిల్లా తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం మంగళవారం సంగారెడ్డి సంఘ భవన్‌లో జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మొహమ్మద్ షరీఫ్, కార్యదర్శి జె. నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సమావేశానికి రాష్ట్ర తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దాస్య నాయక్, కార్యదర్శి ఖాదర్ బిన్ హసన్, అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజేందర్ కోశాధికారి ధనరాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే సంగారెడ్డి జిల్లా టీఎన్జీఓఎస్ సంఘం అధ్యక్షులు మొహమ్మద్ జావిద్ అలీ, కార్యదర్శి వేల్పూరు రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జావిద్ అలీ మాట్లాడుతూ నాల్గవ తరగతి ఉద్యోగులు ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారి సమస్యలు ఇంకా పూర్తిస్థాయిలో పరిష్కారం కాలేదన్నారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఉద్యోగుల పదోన్నతులు, బదిలీలు, సర్వీస్ సంబంధిత సమస్యలు, పెండింగ్‌లో ఉన్న ఇతర అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. దాస్య నాయక్ మాట్లాడుతూ నాల్గవ తరగతి ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఆరోగ్య భద్రత



కొరకు ఉద్యోగులందరూ ఐక్యంగా ఉండి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షరీఫ్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు రాష్ట్ర సంఘం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ ఉద్యోగులందరూ సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని తమ సమస్యలను సంఘం దృష్టికి తీసుకురావాలని కోరారు. అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, ప్రమోద్, యాదవ రెడ్డి, విజయ్ తదితరులు సమావేశంలో పాల్గొని నాల్గవ తరగతి ఉద్యోగులకు సంఘం తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. సమావేశంలో పలువురు నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు, ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు

## సైబరాబాద్ సీపీని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ సీనియర్ నేత పిడికిటి గోపాల్ చౌదరి

### ప్రజా సమస్యలు, శాంతిభద్రతల అంశాలపై సీపీ రమేష్ రెడ్డితో చర్చ

**కూకట్‌పల్లి, ఆగస్టు 11 (వార్త వేదిక సూర్య) :**



సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డిని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పిడికిటి గోపాల్ చౌదరి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పలు అంశాలతో పాటు కూకట్‌పల్లి నియోజకవర్గానికి సంబంధించిన వివిధ విషయాలపై సీపీతో గోపాల్ చౌదరి చర్చించినట్లు తెలిపారు. ఈ భేటీలో ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడం, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు భద్రత కల్పించడం తదితర అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నట్లు సమాచారం. ప్రజల సమస్యలను పోలీసు యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరంపై కూడా చర్చ జరిగినట్లు గోపాల్ చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా సీపీ రమేష్ రెడ్డి ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ చేపడుతున్న చర్యలను వివరించినట్లు తెలిపారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే సంబంధిత పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించినట్లు పేర్కొన్నారు. సమావేశం అనంతరం సీపీ రమేష్ రెడ్డిని పిడికిటి గోపాల్ చౌదరి శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా సీపీకి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. మర్యాదపూర్వకంగా జరిగిన ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగినట్లు గోపాల్ చౌదరి పేర్కొన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతలు, స్థానిక సమస్యల పరిష్కారానికి పోలీసు శాఖతో సమన్వయంతో ముందుకు సాగుతామని ఈ సందర్భంగా గోపాల్ చౌదరి తెలిపారు.

# జర్నలిస్టుల సంక్షేమమే మా ప్రధాన ఎజెండా : జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి


### 70 సంవత్సరాల చరిత్ర కలిగిన యూనియన్:: రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైసల్

### - పటాన్‌చెరులో టీయూడబ్ల్యూజే--ఐజేయూ సర్వసభ్య సమావేశం

### - ఇంటి స్థలాలు, ఆరోగ్య కార్డులు, అక్రిడిటేషన్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

**సంగారెడ్డి, వార్త వేదిక సూర్య ఆగస్టు 11:**

జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే--ఐజేయూ) పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గ సర్వసభ్య సమావేశం మంగళవారం రామచంద్రాపూర్‌లోని లక్ష్మీ గార్డెన్స్‌లో నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, యూనియన్ బలోపేతం, సంక్షేమ కార్యక్రమాలపై నాయకులు విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే యూనియన్ ప్రధాన ఎజెండా అని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. యూనియన్ బలోపేతానికి ప్రతి సభ్యుడు



భాగస్వామి కావాలని, జర్నలిస్టుల సమస్యలపై సమష్టిగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న జర్నలిస్టులు అనేక సమస్యల మధ్య విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం ప్రాధాన్యతతో పరిష్కరించాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని, కుటుంబాలకు ఉపయోగపడే విధంగా ఆరోగ్య కార్డులు అందించాలని డిమాండ్ చేశారు.

అర్హత ఉన్నప్పటికీ ఇంకా అక్రిడిటేషన్ కార్డులు అందని జర్నలిస్టులు ఉన్నారని, వారందరికీ నిబంధనల మేరకు కార్డులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. చిన్న, మధ్య తరహా పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, ఫోటో జర్నలిస్టులు సహా అన్ని విభాగాల్లో పనిచేస్తున్న పాత్రికేయుల సమస్యలను సమానంగా పరిగణించాలని అభిప్రాయపడ్డారు.

జర్నలిస్టుల మధ్య ఐక్యత ఉంటేనే సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. యూనియన్‌ను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రతి జర్నలిస్టుకు అండగా నిలిచేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం విషయంలో సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ఏ.కే. పైసల్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు యూనియన్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, ఆరోగ్య కార్డులు, అక్రిడిటేషన్ కార్డులు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉంటేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, యూనియన్‌ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో , జిల్లా కమిటీ నాయకులు, కార్యవర్గ సభ్యులు మాట్లాడి తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్, చిన్న, మధ్య తరహా పత్రికల సంఘం, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్, ప్రెస్‌క్లబ్‌ల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు పాల్గొని జర్నలిస్టుల సమస్యలు, సంక్షేమంపై తమ సూచనలు చేశారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 84
బుధవారం
12 ఆగష్టు 2026



## హర్ ఘర్ తిరంగా స్ఫూర్తితో మహిళల తిరంగయాత్ర

**రాజేంద్రనగర్ ఆగస్టు 11 ( వార్త వేదిక సూర్య ) :**
హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బీజేపీ నాయకురాలు ఉమా రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం హైదరగూడ పరిధిలోని ప్లెజెంట్ పార్క్, న్యూ ఫ్రెండ్స్ కాలనీ ప్రాంతాల్లో మహిళలు తిరంగయాత్ర నిర్వహించారు. ఇంటింటికీ జాతీయ జెండాను తీసుకెళ్లి, ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటుతూ మహిళలు ఉత్సాహంగా తిరంగయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లావణ్య, రేణుక, కిరణ్, ప్రణీత రెడ్డి, సుజాత, భావన, కళ, అనురాధ, అనిత తదితరులు పాల్గొన్నారు.

## కాటేదాన్ బంగారు మైసమ్మ ఆలయంలో తొట్టెల ఊరేగింపు

### - పాల్గొన్న ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, ఆగస్టు 10 ( వార్త వేదిక సూర్య ) :**



ఆషాఢ బోనాల పండగను పురస్కరించుకుని కాటేదాన్, గణేష్‌నగర్‌లోని శ్రీ బంగారు మైసమ్మ దేవాలయంలో నిర్వహించిన ఘనమైన తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ హాజరయ్యారు. ?ఈ సందర్భంగా ఆయన ఆలయంలో మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, దర్శనం చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... అమ్మవారి కృపాకటాక్షాలతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. బోనాల ఉత్సవాలు మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు మరియు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం

### - ప్రతి హృదయంలో దేశభక్తి మైలార్‌దేవ్‌పల్లి-2 డివిజన్‌లో ఘనంగా "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం

**రాజేంద్రనగర్, ఆగస్టు 11 ( వార్త వేదిక సూర్య ) :**




భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ మైలార్‌దేవ్‌పల్లి–2 డివిజన్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు డివిజన్ అధ్యక్షుడు సురెడ్డి వినయ్ రెడ్డి తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి, జాతీయ ఐక్యత, అఖండ భారత స్ఫూర్తిని ప్రజల్లో మరింత బలపరచడమే కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు, యువతతో పాటు దేశభక్తి గల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జోగి రవి, రాజు, మహేందర్, బల్ల శ్రీనివాస్ యాదవ్, గూడూరి అంజి, కొండల, సురేశ్ యాదవ్, నవీన్, రాతిక్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొననున్నట్లు తెలిపారు.ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం -- ప్రతి హృదయంలో దేశభక్తి అనే సందేశంతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు

## పర్వతాల రాజేందర్ ఆధ్వర్యంలో జంగమ్మెట్‌లో ఘనంగా పాలారం బండి ఊరేగింపు

### బోనాల ఉత్సవాల్లో భక్తుల సందడి భారీగా పాల్గొన్న ప్రజలు

**రాజేంద్రనగర్, ఆగస్టు 11 ( వార్త వేదిక సూర్య ) :**
బోనాల పండుగను పురస్కరించుకుని జంగమ్మెట్‌లో ప్రతి ఏడాది నిర్వహించే పాలారం బండి ఊరేగింపు కార్యక్రమాన్ని ఈసారి కూడా ఘనంగా నిర్వహించారు. జంగమ్మెట్‌లోని శ్రీ బంగారు మైసమ్మ ఆలయం నుంచి ఫలక్‌నుమా స్టేషన్ రోడ్డులోని శ్రీ పోచమ్మ ఆలయం వరకు పాలారం బండి ఊరేగింపు కొనసాగింది.



ఊరేగింపులో పోతరాజుల విన్యాసాలు, డప్పుల మోత, కోలాట ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పి. సదామణి, షాల్ సాయి ఉదయ్, సాయి కిరణ్, డి. అఖిల్, అశోక్, మహేందర్, లక్ష్మణ్, రాము, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఆర్థిక వ్యవస్థను ధ్వంసం బీజేపీ ప్రభుత్వం




### పల్లా దేవేందర్ రెడ్డీ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి

### మల్లె పల్లీ మండలంలో సిపిఐ ప్రచార జాతా

**దేవరకొండ ఆగస్టు 11 ( వార్త వేదిక సూర్య ):-**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేసిన ఘనతను సొంతం చేసుకుందని, రామభక్తులం అని చెప్పుకునే మోడీ, అమిత్ షా, బిజెపి నేతలు వారి పాలనలో అయోధ్య రాముడికి రక్షణ లేకుండా పోయిందని, అక్రమార్కులకు బిజెపి అడ్డగా ఉందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి అన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ సమితి పిలుపు మేరకు మంగళ వారం కొండ మల్లేపల్లి కేంద్రం లో సిపిఐ ప్రచార జాత కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైనా నల్లగొండ జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ రామభక్తులం అని చెప్పుకునే మోడీ, అమిత్ షా, బిజెపి నేతలు వారి పాలనలో అయోధ్య రామాలయం రూ.200 కోట్ల రూపాయల చోరీ చోరీ జరిగితే ఇంతవరకు విచారణ చేయలేదన్నారు. అయోధ్య రామాలయం రూ.200 కోట్ల రూపాయల చోరీపై రామ భక్తులకు మోడీ, షా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.అక్రమార్కులకు బిజెపి అడ్డగా ఉందని విమర్శించారు. సెప్టెంబర్ 1వ తేదీన ఛలో డిల్లీ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నల్లగొండ జిల్లా కార్యవర్గ సభ్యులు తూము బుచ్చిరెడ్డి,గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ అంజయ్య నాయక్ ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, మండల కార్యదర్శి జి వెంకటేశ్వర రెడ్డి, సహాయ కార్యదర్శి శేఖరచారి, సొమ్లానాయక్, మైనుద్దీన్ బి వెంకటరమణ,దేప సుదర్శన్ రెడ్డి ఎస్ కనకాచారి బి శైలేష్,నూనే రామస్వామి పల్లా రంగా రెడ్డి, చరణ్ రెడ్డి, జయరాములు, కాంతా రావు, శ్రీను ఆంజనేయులు యాదయ్య మధు వీరస్వామి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## గంధంవారి గూడెంలో అభినందన సభ

**నల్లగొండ బ్యూరో, ఆగస్టు 11 (వార్తా వేదిక సూర్య )**




ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే సూక్తిని సిస్టర్లు తమ నిరంతర సేవలతో నిజం చేస్తున్నారని బిషప్ థమన్ కుమార్, జీఆర్ఐ ప్రెసిడెంట్ ఫాదర్ బాలశౌరి లు కొనియాడారు. ఇదే స్ఫూర్తి తో మరిన్ని ఉన్నతమైన సేవలు అందాలని ఆకాంక్షించారు. నల్లగొండ పరిసర ప్రాంతాల్లో ఎన్నో ఏళ్లుగా నిరుపేదలకు, ఆపన్నులకు నిరంతర సేవలందిస్తున్న స్థానిక కాథలిక్ సిస్టర్స్ మఠం ఒక అరుదైన, చారిత్రాత్మక మైలురాయిని అధిగమించింది. ఈ కాంగ్రిగేషన్‌కు అత్యున్నత చట్టబద్ధమైన స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించే సుయి జురిస్ హోదా దక్కింది. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని మంగళవారం నల్లగొండ డైసీస్ పరిధిలోని గంధంవారి గూడెంలో ప్రత్యేక కృతజ్ఞతా బలిపూజ, అభినందన సభను అత్యంత వైభవంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఒక స్థానిక సేవా సంస్థకు ఇలాంటి అత్యున్నత స్వతంత్ర సుయి జురిస్ హోదా రావడం ఇదే మొట్టమొదటిసారి కావడం విశేషం. ఇది యావత్ తెలంగాణ క్రైస్తవ సమాజానికే ఒక గొప్ప వరమని సభలో పాల్గొన్న పెద్దలు కొనియాడారు. ఈ వేడుకలో అల్ఫోన్సస్ స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ హృదయ్ కుమార్ రెడ్డి, లిటిల్ ఫ్లవర్ కాలేజ్ ప్రిన్సిపాల్ సిస్టర్ వసంత, చాన్స్ లర్ ఫాదర్ అట్ల రెడ్డి, కేథడ్రల్ పారిష్ ప్రీస్ట్ ఫాదర్ బాలస్వామి, అలాగే ఫాదర్ మైఖేల్, ఫాదర్ ఇన్నయ్య, ఫాదర్ బాలరాజు, ఫాదర్ జూలియన్ తదితర గురువులు, సిస్టర్లు, పెద్ద సంఖ్యలో విశ్వాసులు పాల్గొని సిస్టర్లను అభినందించారు.

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### - బీజేపీ రాష్ట్ర నాయకులు పోతేపాక సాంబయ్య

### రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి



**దేవరకొండ ఆగస్టు 11 (వార్త వేదిక సూర్య):-**
నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండల లో బీజేపీ సమావేశం పెండ్లి పాకాల గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు భూతరాజు భరత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర నాయకులు, మండల ఇన్‌చార్జి పోతేపాక సాంబయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోతేపాక సాంబయ్య మాట్లాడుతూ, హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో, ప్రతి ఇంటిలో విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి, జాతీయ సమైక్యతా భావాన్ని ప్రజల్లో మరింతగా పెంపొందించాలని అన్నారు. అనంతరం కొండమల్లేపల్లి మండలంలోని ప్రధాన ప్రజా సమస్యలు, రహదారులు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. గ్రామాల వారీగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజా ఉద్యమం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని పోతేపాక సాంబయ్య విమర్శించారు. రైతులు, యువత, మహిళలు, పేదలు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి అని డిమాండ్ చేశారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తే బీజేపీ చూస్తూ ఊరుకోదని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి ప్రజా సమస్యల పరిష్కారానికి బీజేపీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం పోరాడాలని సాంబయ్య పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సున్నప్రోలు పద్మావతి గారు మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు యాదయ్య యూమోర్చ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ నెల్లికంటి గోపి ఉపాధ్యక్షులు లింగస్వామి వశ్య నాయక్ కార్యదర్శి విజయ్ తారయ్య వెంకటేష్ , లక్ష్మణ్ బాబూజీ ఆనంద్ గణేష్ చందు ఉదయ్ కార్యకర్తలు పాల్గొన్నారు

# భూగర్భ జల సంరక్షణకు జలసిరి

### - ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా


**చౌటుప్పల్: ఆగస్టు 11 వార్తా వేదిక సూర్య**
భూగర్భ జల సంరక్షణ కోసమే జలసిరిలో భాగంగా ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టామని ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలసిరి కార్యక్రమాన్ని చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామంలో మంగళవారం ప్రారంభించారు. జలసిరి కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతకు సర్పంచ్ జువ్వి నర్సింహ్మా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షపు నీరు వృథా కాకుండా, భూగర్భంలోకి వెళ్లేందుకు ఇంకుడు గుంతలు దోహదపడతాయన్నారు. వర్షపు నీటిని నిల్వ చేసేందుకు వీలుగా, నీటి మట్టాల పెంపుదలకు ఇంకుడు గుంతలు ప్రాముఖ్యత వహిస్తాయన్నారు. భూగర్భంలో నీటిమట్టం పెంపొందించడం ఇంకుడు



గుంతలతోనే సాధ్యమవుతుందన్నారు. గ్రామంలో సాధ్యమైనంత వరకు ఇంకుడు గుంతలు నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సామిడి సంధ్య, ఐతరాజు శారద, రాచకొండ భార్గవ్, జీడిముడ్ల శోభ, గునుగంటి వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయిలో సమాచార హక్కు చట్టం 2005 ను సమగ్రంగా అమలుచేయాలని కోరుతూ డిఆర్ఓ ఆర్ కి వినతి

**నల్లగొండ బ్యూరో, ఆగస్టు 11 (వార్తా వేదిక సూర్య )**
సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ( ఆర్.టి.ఐ-2005 ) జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి సూచన మేరకు నల్గొండ జిల్లా అధ్యక్షులు సిద్ధం వెంకన్న ఆధ్వర్యంలో డిఆర్ఓ ఆర్. దశరథ కి సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జిల్లాస్థాయిలో సమాచార హక్కు చట్టం 2005 సమగ్రంగా అమలుచేయాలని, జిల్లా సమాచార హక్కు చట్టం కమిటీ ని ఏర్పాటు చేయాలని, జిల్లాస్థాయి మానిటరింగ్ మెంబర్స్ ను ఏర్పాటుచేయాలని, వ్యవస్థ పునరుద్ధరణ, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సహాయ కేంద్రం ఏర్పాటు చేయాలని, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు, సమాచార హక్కు చట్టం సాధన కమిటీకి ప్రాధాన్యత కల్పించడం తో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి, తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ కి మా సమాచార హక్కు చట్టం సాధన కమిటీని సిఫార్సు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులైన వైస్ ప్రెసిడెంట్ బైరు రవి,సెక్రటరీలు పెరుమాండ్ల లక్ష్మయ్య, బండారు జలంధర్ మరియు తక్కెళ్ళపల్లి విజయ్, జాయింట్ సెక్రటరీ వెంకటకృష్ణ నాయుడు పాల్గొన్నారు.



# నల్లగొండ



## రమావత్ బిచ్య నాయక్ మృతి బాధాకరం

### -దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ ఆగస్టు 11 (వార్త వేదిక సూర్య):-**
దేవరకొండ మండలం పెద్ద తండాకు చెందిన రమావత్ బిచ్య నాయక్ మృతి బాధాకరమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం పెద్ద తండాలో బిచ్య నాయక్ మృతదేహానికి రమావత్ రవీంద్ర కుమార్ పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ బిచ్య నాయక్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రామావత్ నర్సింహ, శేరిపల్లి సర్పంచ్ రమావత్ బలరాం తదితరులు పాల్గొన్నారు

## చేరుపల్లి యల్లమ్మ మృతి బాధాకరం

### -దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ ఆగస్టు 11 (వార్త వేదిక సూర్య):-**
దేవరకొండ పట్టణానికి చెందిన చేరుపల్లి యల్లమ్మ మృతి బాధాకరమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని 10వ వార్డులో చేరుపల్లి యల్లమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.యల్లమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నల్లగాసు సత్యనారాయణ, గాజుల రాజేష్, పగడిమర్రి రఘురాములు,నిరంజన్, నజీర్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ విజయవంతంగా ముగియడంలో బి ఎల్ ఏ ల కృషి అభినందనీయం

### --- దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ ఆగస్టు 11 (వార్త వేదిక సూర్య):-**



ఎస్.ఐ.ఆర్. (సార్ ) ప్రక్రియ విజయవంతంగా ముగియడంలో బూత్ లెవల్ ఏజెంట్లు ( బి ఎల్ ఏ లు) అందించిన సేవలు, చూపిన నిబద్ధత అభినందనీయమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తూ, అర్హులైన ఓటర్ల హక్కులను కాపాడటంతో పాటు అనర్హులైన ఓటర్లను గుర్తించే ప్రక్రియలో బి ఎల్ ఏ లు చూపిన నిబద్ధత, పట్టుదల, బాధ్యత ప్రశంసనీయమన్నారు .ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు హక్కు కల్పించడంతో పాటు ఓటర్ల జాబితాలో ఉన్న తప్పులు, అనర్హుల వివరాలను గుర్తించడం వంటి ప్రక్రియలో బి ఎల్ ఏ లు కీలక పాత్ర పోషించారని తెలిపారు.ఎండ, వానలను లెక్కచేయకుండా ప్రజల వద్దకు వెళ్లి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించిన ప్రతి బి ఎల్ ఏ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో పనిచేయాలని రమావత్ రవీంద్ర కుమార్ ఆకాంక్షించారు

## విద్యార్థుల కు ఉపయోగకరంగా సైన్స్ ఫెయిర్

**గట్టుప్పల.ఆగస్టు11.వార్త వేదిక సూర్య:**
గట్టుప్పల మండల కేంద్రం లో లైట్ అంఢ్ లైఫ్ యూత్ ఆద్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు 80 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సైన్స్ ఫెయిర్ చిత్రలేఖనం నిర్వహణ. నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ



అమృతదేవి ,యూత్ సభ్యులు దోర్నాల వినయ్, నేలంటి రాజు, నామాని కిరణ్, ఈడం విజయ్,ప్రసాద్, దుబ్బాక యాదయ్య, అప్పం. భాస్కర్, పున్న.మల్లేశ్, గంజి సురేష్, శ్రీనివాస్, దోర్నాల కుమారస్వామి, గౌతం తదితరులు పాల్గొన్నారు

## హనుమాన్ చాలీసా పారాయణంతో సత్ఫలితాలు పొందుతారు : వింజమూరు చంద్రమౌళి

**దేవరకొండ ఆగస్టు 11 (వార్తా వేదిక సూర్య )**
ప్రతిరోజు హనుమాన్ చాలీసా పారాయణం చదివితే సత్ఫలితాలు పొందుతారని వింజమూరు చంద్రమౌళి అన్నారు. సమయం లేనివారు మంగళవారం శనివారం రోజులలో చదివిన మంచి జరుగుతుందన్నారు. మంగళ వారం నల్గొండ జిల్లా కొండ మల్లేపల్లి మండల పరిధిలోని కొలుముంత లపహడ్ గ్రామం లో గల ఆంజనేయ స్వామి



దేవాలయంలో హనుమాన్ చాలీసా పారాయణం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హనుమాన్ చాలీసా చేసే విధానం దాని వలన కలిగే ఫలితాలను భక్తులకు సూచించారు. హనుమాన్ చాలీసా చాలా సులభమైనది, కానీ భక్తితో చేస్తే ఫలితం బాగుంటుంది అన్నారు.

కార్యక్రమ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు .ఈ కార్యక్రమంలో దాచేపల్లి వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి ఎల్లయ్య, మాడుగుల యాదగిరి, ఏరుకొండ రాము, బొడ్డుపల్లి యాదగిరి, బొడ్డుపల్లి శ్రీనివాస్, ఎలిజెర్ల శ్రీను, బొడ్డుపల్లి యాదగిరి, నరసింహ, అఖిల్ ,రాజేష్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు



# నాగర్‌కర్నూల్



## ఆగస్టు 13న ప్రపంచ అవయవ దాన దినోత్సవం కార్యక్రమం

నాగర్ కర్నూల్ ఆగస్టు 11( వార్త వేదిక సూర్య ) :
కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆగస్టు 13న ప్రపంచ అవయవ దాన దినోత్సవ వాల్ పోస్టర్స్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవయవ దానం మనిషి మరణించినప్పటికీ, వారు దానం చేసే అవయవాల ద్వారా మరో నలుగురికి ప్రాణం పోయవచ్చు. అన్ని దానాలకంటే ప్రాణాన్ని నిలబెట్టే అవయవ దానం అత్యంత గొప్పదని అన్నారు.ప్రపంచ అవయవ దాన అవగాహన సదస్సులో స్థానిక నాయకులు,యువకులు ప్రతి ఒక్కరు పాల్గొనాలి కోరారు. కార్యక్రమానికి శాసన సభ్యులు శ్రీ కసి రెడ్డి నారాయణ రెడ్డి ,మరియు మున్సిపల్ ఛైర్పర్సన్ శ్రీమతి బృంగి రత్నమాల ఆనందకుమార్ హాజరు కానున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ శరీర అవయవ దాతలు సంఘం నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ ఉదయ్ కుమార్ ఆసుపత్రి వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ విజయవంతం.. బీఎల్ఓలకు ఘన సన్మానం..

### క్షేత్రస్థాయిలో బీఎల్ఓల సేవలు అభినందనీయం: మేయర్ గుమ్మల మమతా శ్రీనివాస్..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 11 (వార్త వేదిక సూర్య ):





స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా, విజయవంతంగా పూర్తి చేసిన బూత్ లెవల్ అధికారులు (బి ఎల్ ఓ ) సేవలను మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ మేయర్ గుమ్మల మమతా శ్రీనివాస్ అభినందించారు.

47వ డివిజన్ కార్పొరేటర్ హలీమా తస్నీమ్ అవేజ్ అహ్మద్ ఆధ్వర్యంలో బీఎల్ఓలకు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ గుమ్మల మమతా శ్రీనివాస్ బీఎల్ఓలను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో బీఎల్ఓలు క్షేత్రస్థాయిలో ఎంతో బాధ్యతతో విధులు నిర్వర్తించారని, ప్రజల నుంచి వివరాలను సేకరించి ఓటర్ల జాబితా పారదర్శకతకు కృషి చేశారని కొనియాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటర్ల జాబితా కీలకమని, దాని నిర్వహణలో బీఎల్ఓల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో హన్వాడ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నవనీత, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నయుముద్దీన్, నవాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## యన్మన్ గండ్ల పంచాయతీ కార్యాలయంలో జెడ్పీ సీఈఓ తనిఖీ...

### రికార్డులు, రిజిస్టర్ల పరిశీలన.. నిర్వహణపై అధికారులకు సూచనలు..

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 11 ( వార్త వేదిక సూర్య):



నవాబుపేట మండలంలోని యేన్మంగండ్ల గ్రామపంచాయతీ కార్యాలయాన్ని జెడ్పీ సీఈఓ మంగళవారం తనిఖీ చేశారు. నవాబుపేట ఎంపీడీఓతో కలిసి కార్యాలయంలోని వివిధ రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించి వాటి నిర్వహణ తీరును సమీక్షించారు.

గ్రామపంచాయతీకి సంబంధించిన రికార్డులను నిబంధనల ప్రకారం సక్రమంగా నిర్వహించాలని, అవసరమైన వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. కార్యాలయ పరిపాలనలో పారదర్శకత, క్రమబద్ధత పాటించాలని సీఈఓ సూచించినట్లు యన్మన్ గండ్ల గ్రామ పంచాయితీ కార్యదర్శి సుస్మిత తెలిపారు.

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి జూపల్లి



నాగర్ కర్నూల్ ఆగస్టు 11 ( వార్త వేదిక సూర్య ) :
కొల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని, సంక్షేమ పథకాల అమలుతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నియోజకవర్గంలోని రహదారుల విస్తరణ, మరమ్మతులకు అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఏదుల మండల పరిధిలోని లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంగళవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 36 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.

నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా రహదారుల విస్తరణ, మరమ్మతుల పనులకు నిధులు మంజూరు చేస్తున్నామని చెప్పారు. గతంలో నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన మాజీ ఎమ్మెల్యే అభివృద్ధిపై దృష్టి సారించలేదని, నియోజకవర్గానికి చేసిందేమీ లేదని విమర్శించారు.

పిల్లలకు విద్యతో పాటు విలువలు, సంస్కారం నేర్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని మంత్రి సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పిల్లలు వ్యసనాల బారిన పడకుండా తల్లిదండ్రులు వారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని చెప్పారు. పిల్లల స్నేహాలు, వారి నడవడికపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని సూచించారు. కుటుంబంలో మంచి వాతావరణం కల్పించడం ద్వారా పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దాలని మంత్రి కోరారు.

# పశుపోషణతో రైతులకు అదనపు ఆదాయం,మరికల్‌లో రైతు పొలాన్ని పరిశీలించిన కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



నాగర్‌కర్నూల్ ఆగస్టు 11 ( వార్త వేదిక సూర్య ) :
తిమ్మాజీపేట మండల పరిధిలోని మరికల్ గ్రామంలో రైతు పెర్కంపల్లి లింగం పొలాన్ని సందర్శించారు. రైతు వ్యవసాయంతో పాటు చేపడుతున్న పశువుల పెంపకాన్ని స్వయంగా పరిశీలించిన కలెక్టర్, పశువుల సంరక్షణ, పాల ఉత్పత్తి, పశుపోషణ ద్వారా రైతుకు లభిస్తున్న ఆదాయం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ రైతు పెర్కంపల్లి లింగంతో నేరుగా మాట్లాడారు.

రైతు వద్ద ప్రస్తుతం ఎన్ని పశువులు ఉన్నాయి, వాటిలో పాలిచ్చే పశువుల సంఖ్య ఎంత, రోజువారీగా ఎంత మేర పాల ఉత్పత్తి అవుతోంది, ఉత్పత్తి అవుతున్న పాలను ఎక్కడ విక్రయిస్తున్నారు, పాల విక్రయం ద్వారా నెలవారీగా ఎంత ఆదాయం వస్తోంది అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.

అదేవిధంగా పశువుల పెంపకానికి రైతు చేస్తున్న ఖర్చు, పశువులకు అందిస్తున్న దాణా, పచ్చిమేత, పొడి మేత లభ్యత, పశువుల ఆరోగ్య పరిస్థితి, పశువులకు క్రమం తప్పకుండా టీకాలు వేయిస్తున్నారా లేదా అనే అంశాలను కూడా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పశువులకు ఏవైనా అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు వెంటనే వైద్య సేవలు అందుతున్నాయా, గ్రామస్థాయిలో పశువైద్య సిబ్బంది అందుబాటులో ఉంటున్నారా అనే విషయాలపై కూడా ఆరా తీశారు.

వ్యవసాయంపై మాత్రమే ఆధారపడకుండా పశుపోషణ, పాల ఉత్పత్తి వంటి అనుబంధ రంగాలను కూడా రైతులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పంటల సాగుతో పాటు పశువుల పెంపకం కొనసాగించడం ద్వారా రైతు కుటుంబానికి నిరంతర ఆదాయ వనరు ఏర్పడుతుందని తెలిపారు.

ముఖ్యంగా పాడి పశువుల పెంపకంలో పశువుల ఆరోగ్యం, పోషకాహారం, పరిశుభ్రత, సమయానుకూలంగా వైద్య సేవలు అందించడం కీలకమని కలెక్టర్ తెలిపారు. పశువులకు నాణ్యమైన మేత అందించడం ద్వారా పాల ఉత్పత్తిని పెంచుకోవచ్చని, తద్వారా రైతులకు వచ్చే ఆదాయం కూడా పెరుగుతుందని వివరించారు.

పశువులకు వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సీజనల్ వ్యాధుల సమయంలో పశువులకు అవసరమైన టీకాలు వేయించడంతో పాటు, పశువుల ఆరోగ్యంలో మార్పులు కనిపించిన వెంటనే సమీపంలోని పశువైద్య కేంద్రాన్ని సంప్రదించాలని రైతులకు సూచించారు.

పశువుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అందిస్తున్న పశువైద్య సేవలను రైతులు సద్వినియోగం చేసుకునేలా క్షేత్రస్థాయిలో అధికారులు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.

గ్రామాల్లో పశుపోషక రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించడంతో పాటు పశువుల పెంపకంలో ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

పశువుల పాల ఉత్పత్తి పెరగాలంటే వాటికి సమతుల్యమైన పోషకాహారం అందించడం ఎంతో ముఖ్యమని, పశుగ్రాసం లభ్యత, పచ్చిమేత సాగు, దాణా వినియోగం వంటి అంశాలపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. పశువుల పోషణకు సంబంధించి రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు.

పశుపోషణను కేవలం సంప్రదాయ పద్ధతుల్లో కాకుండా శాస్త్రీయ విధానాలను అనుసరిస్తూ చేపట్టినప్పుడు తక్కువ వ్యయంతో అధిక పాల ఉత్పత్తి సాధించవచ్చని తెలిపారు. పశువుల సంరక్షణలో పరిశుభ్రత, సరైన మేత, తాగునీరు, నివాస ప్రాంతం నిర్వహణ వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

ప్రభుత్వం రైతుల సంక్షేమం, పశుసంపద అభివృద్ధి కోసం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకునేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పశుపోషణపై ఆసక్తి ఉన్న రైతులను గుర్తించి వారికి అవసరమైన మార్గదర్శకత్వం, సాంకేతిక సహకారం అందించాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ వెంట డిఆర్ఓ పాండు, మండల తాహసిల్దార్, మరికల్ సర్పంచ్ రమాదేవి వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ అధికారులు తదితరులు ఉన్నారు

# విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన అడిషనల్ కలెక్టర్

### కేజీబీవీని సందర్శించి విద్యార్థుల సమస్యలు, వసతులపై ఆరా.. అభివృద్ధి, పారిశుద్ధ్య పనులపై అధికారులకు సూచనలు..

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 11 (వార్త వేదిక సూర్య ):
నవాబుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను మహబూబ్‌నగర్ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, వారితో ఆత్మీయంగా ముచ్చటించారు. విద్యార్థినుల విద్యా ప్రగతి, పాఠశాలలో అందుతున్న వసతులు, భోజనం, ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. పాఠశాలలో కొనసాగుతున్న జూఅభివృద్ధి పనులను పరిశీలించి, వాటి పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు.

**అభివృద్ధి, పారిశుద్ధ్య పనులపై పర్యవేక్షణ...**

అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య కార్యక్రమాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, పారిశుద్ధ్య నిర్వహణ, పెండింగ్ సమస్యలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.



ఈ పర్యటనలో జెడ్పీ సీఈఓ/డీపీఓ వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ జయరాం నాయక్, ఎంఈఓ నాగ్య నాయక్, నవాబుపేట సర్పంచ్ గీతారాణి సుధాకరాచారి తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నైపుణ్యమే విజయానికి తొలి అడుగు.

### డైరెక్టర్ ఎం.డి. మునవ్వర్ అలీ

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 11 (వార్తా వేదిక సూర్య )
తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు నాణ్యమైన నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో రాజేంద్రనగర్, హైదరాబాద్‌లోని బి.ఐ.ఆర్.ఇ.డి ఇనిస్టిట్యూట్ (బ్యాంకర్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్, ఎంటర్ప్రెనర్ షిప్ డెవలప్మెంట్) ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ ఎం.డి. మునవ్వర్ అలీ తెలిపారు.

ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ఈ శిక్షణా కార్యక్రమాలు 2026 ఆగస్టు 17 నుండి ప్రారంభం కానున్నాయని ఆయన తెలిపారు. అనుభవజ్ఞులైన శిక్షకుల పర్యవేక్షణలో ఆధునిక పరికరాలతో సిద్ధాంతంతో పాటు విస్తృత ప్రాక్టికల్ శిక్షణ అందించబడుతుందని పేర్కొన్నారు. శిక్షణ అనంతరం అభ్యర్థులు ఉద్యోగాలు పొందడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను కూడా సద్వినియోగం చేసుకునేలా ప్రత్యేక మార్గదర్శకత్వం అందించనున్నట్లు వెల్లడించారు.

ఏసి, రిఫ్రిజిరేటర్ రిపేర్, ఎలెక్ట్రికల్ హౌస్ వైరింగ్, మోటర్ రివైండింగ్ , ఎం. ఎస్ ఆఫీస్ ( కంప్యూటర్ ట్రైనింగ్) కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ శిక్షణ పూర్తిగా ఉచితం. శిక్షణ పొందే అభ్యర్థులకు ఉచిత వసతి (హాస్టల్), ఉచిత భోజనం, అవసరమైన శిక్షణా సామగ్రి మరియు ఇతర సౌకర్యాలు కల్పించబడతాయని తెలిపారు. కోర్సును విజయవంతంగా పూర్తిచేసిన అర్హులైన అభ్యర్థులకు 100% ప్లేస్‌మెంట్ సహాయం అందించనున్నట్లు పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన ఆసక్తి గల నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పరిమిత సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నందున వెంటనే నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. సంప్రదించవలసిన నంబర్లు 9494963976, 9398524699, వెబ్‌సైట్: ఞఞఞ.ఎఱతీవస.శీతీస్త్ర, నైపుణ్యమే విజయానికి తొలి అడుగు. ఉచిత శిక్షణ, ఉచిత వసతి, ఉచిత భోజనం, నాణ్యమైన శిక్షణ, ఉద్యోగ సహాయంతో యువత జీవితాల్లో మార్పు తీసుకురావడమే బి.ఐ.ఆర్.ఇ.డి ఇనిస్టిట్యూట్ లక్ష్యమని, ఈ అవకాశాన్ని ప్రతి అర్హత కలిగిన నిరుద్యోగ యువకుడు సద్వినియోగం చేసుకోవాలని సంస్థ డైరెక్టర్ ఎం.డి. మునవ్వర్ అలీ పిలుపునిచ్చారు.

## నేడు దేవరకద్ర ఎమ్మెల్యే పర్యటన..

### భూత్పూర్ నుంచి నెల్లికోండి వరకు.. పలు అభివృద్ధి, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొననున్న జీఎంఆర్..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 11 (వార్త వేదిక సూర్య):



దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్ ) బుధవారం (ఆగస్టు 12) నియోజకవర్గ పరిధిలో విస్తృతంగా పర్యటించనున్నారు. పలు కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలు, పార్టీ శ్రేణులతో మమేకం కానున్నారు.

ఉదయం 9:30 గంటలకు భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించే పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారు.

ఉదయం 11:00 గంటలకు వనపర్తి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ఐడీసీ (ఇరిగేషన్ డెవలప్‌మెంట్ బోర్డ్) సమావేశానికి జిల్లా ఎమ్మెల్యేలు, మంత్రులతో కలిసి హాజరవుతారు.

మధ్యాహ్నం 2:00 గంటలకు చిన్నచింతకుంట మండలం నెల్లికోండి గ్రామంలో నూతన చర్చి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు.

**కార్యకర్తలు, నాయకులు తరలిరావాలి..**


ఎమ్మెల్యే పర్యటనలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, ఐ ఎన్ టి యు సి , సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ దేవరకద్ర నియోజకవర్గ సోషల్ మీడియా విభాగం విజ్ఞప్తి చేసింది.

అలాగే ఎమ్మెల్యే పర్యటనకు సంబంధించిన కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేందుకు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొని కవరేజ్ ఇవ్వాలని కోరారు.

## పేదలకు ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఎల్లవేళలా అండ..

### మర్లబాయి తండాలో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ.. సర్పంచ్ రాజు నాయక్, ఉప సర్పంచ్ శ్రీను నాయక్ చేతుల మీదుగా రూ.60 వేల చెక్కు అందజేత..

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 11(వార్త వేదిక సూర్య ):



పేద ప్రజలకు ఆపన్నహస్తం అందించడంలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఎల్లప్పుడూ ముందుంటున్నారని మిడ్జిల్ మండలం పెద్దగుండ్ల తండా గ్రామపంచాయతీ పరిధిలోని మర్లబాయి తండా ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయం ఎంతో భరోసానిస్తోందని తెలిపారు.

మంగళవారం మర్లబాయి తండాకు చెందిన మెగావత్ మరోన్నీ కి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.60,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును గ్రామ సర్పంచ్ రాజు నాయక్, ఉప సర్పంచ్ శ్రీను నాయక్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఉప సర్పంచ్ శ్రీను నాయక్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పేద ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే స్పందిస్తూ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.

సర్పంచ్ రాజు నాయక్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన పెంచుకోవాలని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఆయా పథకాల ద్వారా లబ్ధి పొందాలని సూచించారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సాలి, గోబ్రి, మాజీ వార్డు మెంబర్ శంకర్ నాయక్, రెడ్యా నాయక్, గన్యా, దీప్లా నాయక్, శంకర్, శ్రీను, నిరంజన్, బద్రి తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 84
బుధవారం
12 ఆగష్టు 2026

# మిడ్జిల్‌లో మార్మోగిన 'హర్ ఘర్ తిరంగా' నినాదం..



**భారీ తిరంగా ర్యాలీతో దేశభక్తి చాటిన బీజేపీ శ్రేణులు..**

**దేశభక్తి నినాదాలతో హోరెత్తిన మిడ్జిల్..**

**జాతీయ జెండాలతో కళకళలాడిన మండల కేంద్రం..**


**ఇళ్లపై జాతీయ జెండా ఎగురవేయాలి: బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి..**

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 11(వార్త వేదిక సూర్య ):
ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా మిడ్జిల్ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం భారీ తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. చేతుల్లో జాతీయ జెండాలు పట్టుకుని, దేశభక్తి నినాదాలతో బీజేపీ శ్రేణులు, రైతులు, యువత ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. దీంతో మిడ్జిల్ మండల కేంద్రం దేశభక్తి నినాదాలతో మార్మోగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ప్రముఖ నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హాజరై ర్యాలీని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జాతీయ జెండా ప్రతి భారతీయుడి గర్వానికి, ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు.

'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం ద్వారా దేశ ప్రజల్లో జాతీయ భావాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు దేశ సార్వభౌమత్వం, ఐక్యత, సమగ్రత పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందుతుందని వారు అన్నారు. ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపును ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు.

ర్యాలీలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, యువమోర్చా జిల్లా మాజీ అధ్యక్షుడు పల్లె తిరుపతి, మాజీ మండల అధ్యక్షుడు నరేందర్, మండల ప్రధాన కార్యదర్శి వాసుదేవ్, మండల ఉపాధ్యక్షుడు వెంకట్ రెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు శేఖర్, నవీన్, బీర్ల శేఖర్, రాములు, నాగరాజుతో పాటు భారీ సంఖ్యలో ట్రాక్టర్ డ్రైవర్లు, రైతులు, యువత, జాతీయవాదులు, దేశభక్తులు పాల్గొన్నారు.



## యన్మన్ గండ్ల సర్పంచ్ నిధులు దుర్వినియోగంపై డీపీఓకు ఫిర్యాదు

మహబూబ్ నగర్ ఆగస్టు11( వార్త వేదిక సూర్య ) :
నవాబుపేట గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలని యన్మన్‌గండ్ల గ్రామపంచాయతీకి చెందిన తొమ్మిది మంది వార్డు సభ్యులు మంగళవారం జిల్లా పంచాయతీ అధికారికి (డీపీఓ) ఫిర్యాదు చేశారు. గ్రామ సర్పంచ్ రంజిత్ గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి సుష్మ భారతి, గ్రామపంచాయతీ నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ వార్డు సభ్యులు కోస్గి చిట్టెమ్మ, కొన్నింటి బాలయ్య, కొన్నింటి రఘు, కోస్గి సరోజ, రియాజ్ షరీఫ్, కొన్నింటి మాధవి, కోస్గి అంజమ్మ, మరికంటి స్వరూప రాణి, పుల్య నాయక్ డీపీఓకు ఫిర్యాదు అందజేశారు.

గ్రామపంచాయతీ నిధుల వినియోగంపై సమగ్ర విచారణ చేపట్టి, నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు తేలితే సర్పంచ్ రంజిత్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి సుష్మ భారతి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డీపీఓను కోరారు. గ్రామపంచాయతీ నిధుల వినియోగానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి, పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని వార్డు సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## ప్రైవేటు ఆసుపత్రుల నర్సులకు ఆరోగ్య బీమా కల్పించాలి: కవిత

హైదరాబాద్, ఆగస్టు 11 ( వార్తా వేదిక సూర్య )



ప్రైవేటు ఆసుపత్రుల్లో పనిచేస్తున్న నర్సులకు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. నర్సుల హక్కులు, సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలతో చర్చించాలని కోరారు.

మంగళవారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో ప్రైవేటు ఆసుపత్రుల నర్సులు కవితను కలిసి తమ సమస్యలను వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్న కవిత.. ఆసుపత్రులు రోగుల నుంచి పెద్ద మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ, అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి కనీస ఆరోగ్య బీమా కూడా లేకపోవడం బాధాకరమన్నారు.

ప్రైవేటు ఆసుపత్రుల్లో పనిచేస్తున్న నర్సులకు వెంటనే ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అలాగే నర్సుల పనివేళలు, వేతనాలు, అదనపు పని గంటల విషయంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

తెలంగాణకు చెందిన ఉద్యోగుల పట్ల వివక్ష చూపుతూ, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వారికి ప్రాధాన్యం ఇస్తున్నారన్న ఫిర్యాదులపై కూడా ప్రభుత్వం దృష్టి సారించాలని కవిత కోరారు. ఈ అంశంలో ప్రభుత్వం జోక్యం చేసుకుని ప్రైవేటు ఆసుపత్రులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని అన్నారు.

ప్రైవేటు ఆసుపత్రుల్లో పనిచేస్తున్న నర్సులు, ఇతర సిబ్బంది హక్కుల పరిరక్షణకు తెలంగాణ రక్షణ సేన అండగా ఉంటుందని కవిత హామీ ఇచ్చారు.

# ఇంటికో బ్యాగ్.. ఇంటికో గులాబీ.. ఇంటికో తులసి!



**యన్మన్‌గండ్లలో సర్పంచ్ మల్గారి రంజిత్‌కుమార్ గౌడ్ వినూత్న కార్యక్రమం..**

**ప్లాస్టిక్‌కు చెక్.. ప్రతి ఇంటికీ పచ్చదనం...**

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 11 (వార్త వేదిక సూర్య ):
పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంచుతూ ప్లాస్టిక్ వినియోగానికి చెక్ పెట్టే లక్ష్యంతో యన్మన్‌గండ్ల గ్రామ సర్పంచ్ మల్గారి రంజిత్‌కుమార్ గౌడ్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇంటికో బ్యాగ్.. ఇంటికో గులాబీ.. ఇంటికో తులసి" అనే నినాదంతో ప్రతి ఇంటికీ పునర్వినియోగ బ్యాగుతో పాటు గులాబీ, తులసి మొక్కలను అందించే కార్యక్రమాన్ని చేపట్టారు.

మంగళవారం యన్మన్‌గండ్ల గ్రామపంచాయతీని సందర్శించిన జెడ్పీ సీఈఓ వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ జయరాం నాయక్ గ్రామస్థులకు బ్యాగులు, మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని తగ్గించి పునర్వినియోగ బ్యాగులను ఉపయోగించాలని, ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలను పెంచి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని సూచించారు.

ప్లాస్టిక్ రహిత.. పచ్చని యన్మన్‌గండ్ల గా గ్రామాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా సర్పంచ్ రంజిత్‌కుమార్ గౌడ్ చేపట్టిన ఈ కార్యక్రమానికి గ్రామస్థుల నుంచి విశేష స్పందన లభించింది. పర్యావరణ పరిరక్షణతో పాటు పరిశుభ్రత, పచ్చదనాన్ని ప్రతి ఇంటికీ చేరువ చేసే ఈ కార్యక్రమం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచుతూ ఇలాంటి వినూత్న కార్యక్రమాలను కొనసాగిస్తామని సర్పంచ్ తెలిపారు.



మహబూబ్‌నగర్



## జీనోమ్ వ్యాలీలో యామ్జెన్ పరిశోధన కేంద్రం

హైదరాబాద్, ఆగస్టు 11 ( వార్తా వేదిక సూర్య )
ప్రపంచ ప్రముఖ జీవసాంకేతిక సంస్థ యామ్జెన్ జీనోమ్ వ్యాలీలో అత్యాధునిక పరిశోధన, ఆవిష్కరణల కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. ఈ మేరకు మంగళవారం సచివాలయంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో తెలంగాణ ప్రభుత్వంతో సంస్థ ప్రతినిధులు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు.

అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబుతో సమావేశమైన యామ్జెన్ ఇండియా ప్రతినిధులు హైదరాబాద్ కేంద్రంగా సంస్థ కార్యకలాపాల విస్తరణపై చర్చించారు. అనంతరం యామ్జెన్ ఇండియా ఎండీ నవీన్ గుళ్లపల్లి, తెలంగాణ పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ జీనోమ్ వ్యాలీలో ఏర్పాటయ్యే పరిశోధన కేంద్రం ద్వారా స్థానిక ప్రతిభావంతులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. యామ్జెన్ ఇటీవల హైదరాబాద్‌లో సుమారు 3 వేల మంది ఉద్యోగులతో భారీ స్థాయి ప్రపంచ సామర్థ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రముఖ ఔషధ సంస్థలు తెలంగాణపై విశ్వాసం వ్యక్తం చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి గర్వకారణమన్నారు.


నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ప్రపంచస్థాయి మౌలిక వసతులు, అభివృద్ధి చెందిన జీనోమ్ వ్యాలీ జీవశాస్త్ర పరిశ్రమల వ్యవస్థ కారణంగా తెలంగాణ ప్రపంచ జీవశాస్త్ర సంస్థలకు కీలక గమ్యస్థానంగా ఎదుగుతోందని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. కొత్త ఉద్యోగాల్లో స్థానిక యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని యామ్జెన్ యాజమాన్యాన్ని కోరారు.

సుమారు 100 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న యామ్జెన్ క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, ఎముకల ఆరోగ్యం, వాపు సంబంధిత వ్యాధులు, శ్వాసకోశ సమస్యలు, అరుదైన వ్యాధులకు వినూత్న చికిత్సల అభివృద్ధిపై పరిశోధనలు చేస్తోంది.

కార్యక్రమంలో పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, తెలంగాణ జీవశాస్త్ర పరిశ్రమల ముఖ్య కార్యనిర్వహణ అధికారి సర్వేశ్ సింగ్, యామ్జెన్ ఇండియా ఎండీ నవీన్ గుళ్లపల్లి, ఈడీ శ్రీను కొసరాజు, అనుమిత తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ రహదారి బాధితులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలి: రాంచందర్‌రావు

హైదరాబాద్, ఆగస్టు 11 ( వార్తా వేదిక సూర్య )




రాజీవ్ రహదారి విస్తరణలో భూములు, ఇళ్లు, భవనాలు కోల్పోతున్న బాధితులకు ప్రభుత్వం న్యాయమైన పరిహారం అందించాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. ఖార్ఖానాలో బాధితులు నిర్వహించిన ఆందోళనకు ఆయన మద్దతు తెలిపి, వారికి సంఘీభావం ప్రకటించారు.

రోడ్డు విస్తరణకు ప్రజలు వ్యతిరేకం కాదని, ప్రజా ప్రయోజనం కోసం తమ భూములు, ఇళ్లు, ఆస్తులను త్యాగం చేస్తున్నారని రాంచందర్‌రావు అన్నారు. అయితే వారికి ఆస్తుల ప్రస్తుత విలువకు అనుగుణంగా సముచిత పరిహారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తూంకుంట ప్రాంతంలో పరిహారం పెంచిన విధంగానే రాజీవ్ రహదారి విస్తరణలో ఆస్తులు కోల్పోతున్న ఖార్ఖానా ప్రాంత ప్రజలకు కూడా పరిహారం పెంచాలని కోరారు. ఖార్ఖానా ప్రాంతం మరింత ఖరీదైన పట్టణ ప్రాంతమైనందున ఇక్కడ తక్కువ పరిహారం ఇవ్వడం సమంజసం కాదన్నారు. బాధితుల న్యాయమైన డిమాండ్లకు బీజేపీ పూర్తిగా మద్దతుగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో రాంచందర్‌రావు నీట్ ప్రశ్నపత్రం లీకేజీ అంశంపై కాంగ్రెస్, ప్రతిపక్ష కూటమి చేపట్టిన ఆందోళనలపై విమర్శలు చేశారు. ఢిల్లీలో జరిగిన ఆందోళనలో అధిక శాతం మంది విద్యార్థులు కాకుండా ఇతరులు పాల్గొన్నారని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలను రాజకీయాలకు ఉపయోగించుకోవద్దని సూచించారు.

జార్ఖండ్‌లో నియామక పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలకు వ్యతిరేకంగా విద్యార్థులు తొమ్మిది రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నారని, వారి సమస్యలపై కాంగ్రెస్ నాయకులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ప్రశ్నపత్రాల లీకేజీ కేసులను కేంద్ర దర్యాప్తు సంస్థకు అప్పగించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు.

జార్ఖండ్‌లో కాంగ్రెస్ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ విద్యార్థుల సమస్యలను ఎందుకు పరిష్కరించడం లేదని రాంచందర్‌రావు ప్రశ్నించారు. విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జి, ఇతర అణచివేత చర్యలు జరుగుతున్నాయని ఆరోపించారు. నిజంగా విద్యార్థుల పక్షాన ఉంటే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ జార్ఖండ్‌కు వెళ్లి విద్యార్థుల సమస్యలను తెలుసుకోవాలని సూచించారు.

విద్యార్థుల సమస్యలపై పార్లమెంటులో చర్చకు కాంగ్రెస్ ముందుకు రావాలని ఆయన కోరారు. ఢిల్లీలో నిరాహార దీక్ష చేపట్టిన సోనమ్ వాంగ్‌చుక్ సమస్యలను కేంద్ర మంత్రులు, బీజేపీ నాయకత్వం వెళ్లి తెలుసుకుని పరిష్కారం కోసం చర్యలు చేపట్టిందని తెలిపారు. నీట్ వ్యవహారంలో నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన విషయాన్ని గుర్తుచేశారు. అదే విధంగా జార్ఖండ్‌లో ప్రశ్నపత్రాల లీకేజీలపై రాష్ట్ర ప్రభుత్వం కూడా నైతిక బాధ్యత తీసుకోవాలని రాంచందర్‌రావు డిమాండ్ చేశారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్: మంత్రి సీతక్క

హైదరాబాద్, ఆగస్టు 11 ( వార్తా వేదిక సూర్య )
అర్హులైన పేదలు, బలహీన వర్గాలకు సామాజిక భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. చేయూత సామాజిక భద్రత పింఛన్ పథకం కింద కొత్త పింఛన్ల కోసం ఆగస్టు 31 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. తొలి దశలో వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, తలసేమియా, సికిల్ సెల్, హీమోఫీలియా వంటి వ్యాధులతో బాధపడుతున్న అర్హులకు కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. కొత్త పింఛన్ల అర్హత ప్రమాణాల్లో ఎలాంటి మార్పు చేయలేదని ఆమె స్పష్టం చేశారు. గతంలో అమల్లో ఉన్న ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే అర్హతలను పరిశీలించి పింఛన్లు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రజాపాలన, 99 రోజుల ప్రగతి ప్రణాళిక గ్రామసభలు, ప్రజావాణిలో ఇప్పటికే దరఖాస్తు చేసి అవసరమైన పత్రాలు సమర్పించిన వారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదన్నారు. అవసరమైన పత్రాలు సమర్పించని వారు, ఇప్పటివరకు దరఖాస్తు చేయని అర్హులు కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

అర్హత నిర్ధారణ కోసం సంబంధిత శాఖల నుంచి అవసరమైన ధ్రువపత్రాలను అధికారులు సేకరిస్తారని, అనంతరం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అర్హుల జాబితాను జిల్లా కలెక్టర్ ఆమోదంతో ఖరారు చేస్తారని సీతక్క తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా స్వయం సహాయక సంఘాల సమాఖ్యలు సహకరించాలని మంత్రి సూచించారు. ముఖ్యంగా వితంతువులు, ఒంటరి మహిళలకు దరఖాస్తు ప్రక్రియతో పాటు అవసరమైన ధ్రువపత్రాల సేకరణలో సహాయం చేయాలని కోరారు. అర్హత ఉన్న ఏ ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమానికి దూరం కాకూడదన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన వారు ఆగస్టు 31లోగా దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు.



## బాల్య వివాహాలకు స్వస్తి పలుకుదాం

# పిల్లల భవిష్యత్తును కాపాడుదాం

**భువనగిరి//రాజాపేట టౌన్ ఆగస్టు 11: వార్త వేదిక సూర్య :** రాజాపేట మండలం చల్లూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాల)లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం బాల్య వివాహాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల వల్ల కలిగే సామాజిక, విద్యా, ఆరోగ్య మరియు భవిష్యత్ పరిణామాలను విద్యార్థులకు వివరించారు. బాల్య వివాహాలను అరికట్టడంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజలు సమిష్టిగా బాధ్యత వహించాలని సూచించారు. బాలల హక్కులు, రక్షణ, భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.

పిల్లలకు ఎలాంటి సమస్య ఎదురైనా సహాయం కోసం చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, అత్యవసర సహాయ నంబర్ 112ను సంప్రదించాలని సూచించారు. బాల్య వివాహాలు జరగకుండా ముందస్తుగా సమాచారం అందించడం ద్వారా బాలల భవిష్యత్తును కాపాడవచ్చని తెలిపారు.

కార్యక్రమంలో కె. హరిబాబు, ఎ. ప్రతిభ, టి. మహిపాల్ తదితరులు పాల్గొని విద్యార్థులకు బాలల హక్కులు, బాల్య వివాహాల నివారణ, చైల్డ్ హెల్ప్‌లైన్‌పై అవగాహన కల్పించారు.





## యాదాద్రి భువనగిరి

## భాజపా ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా



**మోత్కూరు, ఆగస్టు 11 ( వార్త వేదిక సూర్య ):** దేశంలో ప్రతి పౌరుడు దేశభక్తిని చాటేందుకు తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని భారత ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ పిలుపులో భాగంగా మంగళవారం బాజపా జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ గుప్తా తమ ఇంటిపై జెండాను ఎగరవేశారు.

# రైతు వేదికలో వ్యవసాయ సాంకేతిక శిక్షణా కార్యక్రమం

- సమీకృత వ్యవసాయం, పంట మార్పిడిపై రైతులకు అవగాహన
- ఒకే పంటపై ఆధారపడకుండా ఆరుతడి పంటల వైపు మళ్లాలి
- అవగాహన కల్పించిన వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీలత

**మోటకొండూరు, ఆగస్టు 11 (వార్త వేదిక సూర్య):-** మోటకొండూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం 'వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ' ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయంపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ సలహా, సాంకేతిక బదిలీ కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీలత ముఖ్య అతిథిగా హాజరై, ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, సాగు పద్ధతులపై రైతులకు దిశానిర్దేశం చేశారు.సముద్ర జలాల ఉష్ణోగ్రతల్లో వచ్చే మార్పుల వల్ల భవిష్యత్తులో ఏర్పడబోయే అనిశ్చిత వర్షపాతం, సాగునీటి కొరత పట్ల రైతులు ముందుగానే అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. నీటి ఎద్దడిని తట్టుకునేందుకు రైతులు ఒకే పంటకు పరిమితం కాకుండా, కంది, పెసర, మినుము, జొన్న, మొక్కజొన్న, వేరుశనగ వంటి ఆరుతడి పంటలను ప్రోత్సహించాలని వివరించారు.





### సమీకృత వ్యవసాయంతోనే అధిక లాభాలు

వ్యవసాయంలో కేవలం ఒకే పంటపై ఆధారపడకుండా, పంటల సాగుతో పాటు పశు పోషణ, కోళ్ల పెంపకం వంటి వాటిని చేపడుతూ 'సమీకృత వ్యవసాయం' ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని డాక్టర్ శ్రీలత సూచించారు. పంటల అవశేషాలను పశువులకు మేతగా వాడటం, పశువుల నుంచి వచ్చే పేడ, మూత్రాన్ని జీవ ఎరువుల తయారీలో ఉపయోగించడం ద్వారా బయట కొనుగోలు చేసే ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించి వ్యవసాయ ఖర్చులను బాగా తగ్గించుకోవచ్చని ఆమె రైతులకు సలహా ఇచ్చారు.

అనంతరం మండలంలోని పలు రైతులు సాగు చేస్తున్న వరి ,పత్తి ,జొన్న, పంటలను సందర్శించి పరపరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీలత, రాములమ్మ, స్వాతి,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ నెమ్మని సుబ్రహ్మణ్యం, మండల వ్యవసాయ అధికారి (ఏఓ) మాధవీలత,గ్రామ సర్పంచులు భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, పసల ప్రదీప్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) మౌనిక, వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ సభ్యులు, గ్రామ వనరుల సహాయకులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్రాన్ని కరెన్సీ నోట్లపై ముద్రించాలి



**మోత్కూరు, ఆగస్టు 11 ( వార్త వేదిక సూర్య):** భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రాన్ని కరెన్సీ నోట్లపై ముద్రించాలని డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం గుమ్మిడేల్లి పరుశరాములు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం వల్లనే దేశంలో ప్రతి పేదవాడు గౌరవంగా బతుకుతున్నారని, ప్రతి లావాదేవీలో ఆయన గుర్తుండేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో ఆయన వెంట ఆ సంఘం నాయకులు కూరెళ్ళ సైదులు, పల్లె నవీన్, ఎడ్ల నరేష్,పల్లపు సమ్మయ్య, అంజయ్య, రుద్రపల్లి నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల గొంతుకగా ఎం ఎల్ ఎఫ్ జిల్లా జనరల్ సెక్రటరీగా సుక్క శ్రవణ్ కుమార్

- బలహీన వర్గాల న్యాయవాదుల హక్కులు.. జూనియర్ న్యాయవాదుల సంక్షేమమే లక్ష్యం



**రామన్నపేట ఆగస్టు 11 (వార్త వేదిక సూర్య) :** రామన్నపేట: యాదాద్రి భువనగిరి జిల్లా ఏం ఎల్ ఎఫ్ జనరల్ సెక్రటరీగా రామన్నపేటకు చెందిన న్యాయవాది,ఏ జి పి సుక్క శ్రవణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా రామన్నపే ఎం ఎల్ ఎఫ్ సభ్యులు,సీనియర్ న్యాయవాదులు,సహచర న్యాయవాదులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.బలహీన వర్గాల న్యాయవాదుల హక్కుల పరిరక్షణ,జూనియర్ న్యాయవాదుల సంక్షేమం, అడ్వకేట్ యాక్ట్ సమర్థవంతమైన అమలు, న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఎం ఎల్ ఎఫ్ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తానని సుక్క శ్రవణ్ కుమార్ తెలిపారు.న్యాయవాదుల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ,బాధిత న్యాయవాదుల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.

## అఖండ మహా మృత్యుంజయ యాగం



**చౌటుప్పల్, ఆగస్టు 11 వార్తా వేదిక సూర్య :** లోక కళ్యాణం కోసం చౌటుప్పల్ లోని శ్రీ సోమనాథ క్షేత్రంలో అఖండ మహా మృత్యుంజయ యాగం మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేదమూర్తులచే శాస్త్రోక్తంగా యాగం నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. సమృద్ధిగా వర్షాలు కురవాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో ప్రశాంతంగా జీవనం సాగించాలని ఆకాంక్షిస్తూ శ్రీ సోమనాథ మహర్షికి, మహా శివుడికి పూజలు నిర్వహించారు. మహర్షికి హారతి పట్టి భజనలు చేశారు. మనోయోగ సాధన చేసినవారికి ఆయురారోగ్యాలు లభిస్తాయని వివరించారు. హాజరైన భక్తులందరికీ అన్న ప్రసాదం వితరణ చేశారు. శ్రీ సోమనాథ క్షేత్రం చౌటుప్పల కమిటీ అధ్యక్షుడు బడుగు నరసింహ, కార్యనిర్వాహక అధ్యక్షుడు అప్పిడి రామ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు సుభాష్ చారి, కార్యదర్శి గట్టు ప్రభాకర్, కోశాధికారి ఊర కృష్ణమూర్తి భక్తులు పాల్గొన్నారు.

# మార్పు కావాలి.. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలి

- మోటకొండూరుకు చేరుకున్న సీపీఐ 'ప్రజా చైతన్య యాత్ర'
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై నాయకుల ధ్వజం

**మోటకొండూరు, ఆగస్టు 11(వార్త వేదిక సూర్య):-** కేంద్రంలోని బీజేపీ సర్కారు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, అలాగే రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో చేపట్టిన 'ప్రజా చైతన్య యాత్ర' మంగళవారం మోటకొండూరు మండల కేంద్రానికి చేరుకుంది. మండలంలోని ఆరెగూడెం, మోటకొండూర్ , వర్టూరు, చందేపల్లి,చాడ , ముత్తిరెడ్డిగూడెం గ్రామాలలో సిపి కళాజాత బృందం ప్రదర్శిస్తూ ర్యాలీగా నినాదాలు చేస్తూ ఘనంగా జత నిర్వహించారు."బద్లావ్ జరూరీ హై - మార్పు కావాలి" అనే నినాదంతో ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఆగస్టు 10, 11 తేదీల్లో ఈ యాత్రను నిర్వహిస్తున్నారు. మండల కేంద్రానికి చేరుకున్న యాత్రకు స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి బొలగానీ సత్యనారయణ లు సంయుక్తంగా యాత్రను ఉద్దేశించి సీపీఐ ముఖ్య నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సామాన్యుల నడ్డివిరిచేలా నిత్యావసరాల ధరలు పెంచుతూ, కార్పొరేట్ పెద్దలకు మాత్రమే కొమ్ముకాస్తోందని విమర్శించారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం సైతం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో, క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు.బడుగు, బలహీన వర్గాలు, కార్మికులు, రైతుల పక్షాన నిలబడి నిజాయితీగా పోరాడేది కేవలం కమ్యూనిస్టులేనని నాయకులు స్పష్టం చేశారు. దేశాన్ని, రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని, రాబోయే రోజుల్లో ఈ ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు.






ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేశ్,జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి బండి జంగమ, మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం, యాదగిరిగుట్ట మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, మోటకొండూరు మండల సహాయ కార్యదర్శి ముసుకు పెంట రెడ్డి,కార్యవర్గ సభ్యులు బొల్ల శ్రీను, బీరకాయలు మల్లేష్, మంచాల రాధమ్మ, పశుల నరసింహ, బొడిగే దర్శన్,రాం రెడ్డి,పద్మ,ఉమ, ఏనుగు వేంకట్ రెడ్డి, సుదాగానీ వెంకన్న, ఎండీ శంశుద్దీన్,బొంగు భిక్షం, నాగ చారి,ప్రజా నాట్యమండలి ఇంజ హేమలత, ఎండీ యుసిబి, మాధవీ, జే పాండు తదితరులు పాల్గొన్నారు

# హర్ ఘర్ తిరంగా యాత్రను విజయవంతం చేయండి

- జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి పిలుపు
- ముఖ్యఅతిథిగా బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమర జగన్మోహన్ రెడ్డి హాజరయ్యారు

**భువనగిరి టౌన్ ఆగస్ట్ 11, వార్త వేదిక సూర్య**

భువనగిరి: ఆగస్ట్ 13న భువనగిరి పట్టణంలో నిర్వహించనున్న హర్ ఘర్ తిరంగా యాత్రను విజయవంతం చేయాలని హర్ ఘర్ తిరంగా యాత్ర జిల్లా కన్వీనర్ తడిసిన మల్లారెడ్డి పిలుపునిచ్చారు.

హర్ ఘర్ తిరంగా యాత్రకు సంబంధించిన పట్టణంలోని వివిధ విద్యాసంస్థల యాజమాన్యాలు, ప్రముఖులను కలిసి ఆహ్వానించడంతో పాటు, వివిధ శాఖల అధికారులను కూడా కలిసి కార్యక్రమానికి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా తడిసిన మల్లారెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఈ నెల 13న ఉదయం 10 గంటలకు స్థానిక రైల్వే స్టేషన్ నుంచి హర్ ఘర్ తిరంగా యాత్ర ప్రారంభం కానుందని తెలిపారు. విద్యార్థులు, యువతలో జాతీయ భావాలు, దేశభక్తి, జాతీయ స్ఫూర్తిని పెంపొందించడమే ఈ యాత్ర ప్రధాన ఉద్దేశమని అన్నారు.

దేశభక్తి భావంతో విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని హర్ ఘర్ తిరంగా యాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను గౌరవిస్తూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా యాత్ర జిల్లా కో-కన్వీనర్ పట్నం కపిల్, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమర జగన్మోహన్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు అచ్చయ్య, చంద మహేందర్, యువ మోర్చా నాయకులు రమేష్, పవన్, కొండల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 84 || బుధవారం || ఆగస్టు, 12, 2026




# లయన్స్ క్లబ్ ఆఫ్ సేవ ఆధ్వర్యంలో గర్భిణీలకు అవగాహన



**చౌటుప్పల్ ఆగస్టు 11 వార్త వేదిక సూర్య**చౌటుప్పల్ మున్సిపాలిటీ లోనే తంగడపల్లి రోడ్డు లో గల కళాశ్రీ ఫంక్షన్ హాల్ నందు మంగళవారం రోజున లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి లైన్స్ క్లబ్ చౌటుప్పల సేవా అధ్యక్షులు ఎండి అత్ హర్ పాషా, అధ్యక్షత వహించగా, లైన్స్ క్లబ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా, ముఖ్యఅతిథిగా లైన్స్ క్లబ్ నల్లగొండ జిల్లా రీజియన్ చైర్ పర్సన్ సంజీవరెడ్డి, జోన్ చైర్మన్ ఉప్పు ఆంజనేయులు, గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించడానికి డాక్టర్ వై సూర్యశ్రీ, డాక్టర్ ప్రశాంతి రెడ్డి, డాక్టర్ అవ్వరు శ్రీనివాస్ ప్రసాద్, మాట్లాడుతూ. గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. గర్భధారణ సమయంలో క్రమం తప్పకుండా వైద్యుల సూచనలు మేరకు పరీక్షలు చేయించుకోవడంతో పాటు పౌష్టిక ఆహారం తీసుకోవాలని అన్నారు. ఆహారంలో ఐరన్, పోలిక్ యాసిడ్, కాల్షియం వంటి మందులను వైద్యుల సూచనల ప్రకారం వాడాలని కోరారు. గర్భిణీ స్త్రీలకు సుబ్రమణ్య త్రాగునీరు, పోషకాహారం, తగిన విశ్రాంతి మరియు పరిశుభ్రమైన వాతావరణం ఎంతో అవసరమని తెలియజేశారు. అధిక రక్తపోటు, రక్తస్రావం, తిరుప్రమైన తలనొప్పి, కాళ్లు, అధికంగా వాపు చూపు మస్కబారడం లేదా బిడ్డ కదలికలు తగ్గడం ఒంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. ప్రతి గర్భిణి కి సురక్షితమైన గర్భాదరణ ఆరోగ్యకరమైన ప్రసవం మరియు తల్లి బిడ్డ ఆరోగ్యం కోసం కుటుంబ సభ్యులు సహకరించాలని. గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పై అవగాహన కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు కార్యదర్శి దాచేపల్లి రాజు గుప్తా, కోశాధికారి బత్తిని రఘు, నాంపల్లి రమేష్ గుప్తా, తిరందాసు జగన్ నాథ్, కాసుల వెంకటేశం గౌడ్, కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గొప్ప గోని లక్ష్మణ్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, సిలివేరు మంగయ్య, వనం రాజు, సంపూర్ణ చారి, పోలోజు రాజు, పోలోజు శ్రీనివాస చారి, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# టైర్ల కంపెనీ మూసివేయాలని కంపెనీ ముందు ధర్నా



**యాదాద్రి భువనగిరి బ్యూరో ఆగస్టు 11 వార్తా వేదిక సూర్య** యాదాద్రి భువనగిరి జిల్లాలోని.బొమ్మల రామారం మండలంలోని రంగాపురం గ్రామానికి అతి దగ్గరగా నడుస్తున్న చీడీచీ టైర్ల కంపెనీ మరియు పక్కన ఉన్న ఇతర టైర్ల కంపెనీలు మూసివేయాలని మంగళవారం కంపెనీ ముందు రంగాపురం, పెద్ద పర్వతాపురం, బొమ్మల రామారం గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. వీరికి మద్దతుగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు. కంపెనీ నుంచి వచ్చే దుర్వాసన వల్ల ఊపిరి ఆడటం లేదు, చిన్న పిల్లలకు గర్భిణీ స్త్రీలకు చాలా అనారోగ్యాలకు గురవుతున్నారు.తరచూ జలుబు అలర్జీ వస్తున్నాయి.పీసీబీ అధికారులు తప్పుడు ఎంక్వైరీ చేస్తున్నందున కలెక్టర్ స్పందించాలని కోరారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్లు యాంజాల గణేష్,కట్ట శ్రీకాంత్,ఈగల బాల్ రాజు,ప్రజా సంఘాల నాయకులు మైలారం జంగయ్య,బీఆర్ఎస్,బీజేపీ,సీపిఐ మండల అధ్యక్ష కార్యదర్శులు పోలగొని వెంకటేష్ గౌడ్,వినోద్,అన్నెమోయిన వెంకటేష్, సింగిల్ విండో చైర్మన్ గూదె బాల్స్ నర్సింహా, మాజీ ఎంపిటీసీ సభ్యులు మైలారం రామకృష్ణ,పక్కీరు రాజేందర్ రెడ్డి, బేతాళ శ్రీనివాస్,ధీరావత్ రమేష్, మూడు గ్రామాల వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ మాజీ ఎంపీపీ తుమ్మల నర్సయ్య 3 వ వర్ధంతి



**వలిగొండ :ఆగస్టు 11 ( వార్తావేదిక సూర్య )**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో నర్సయ్య గూడెం కు చెందిన దివంగత సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వలిగొండ మాజీ ఎంపీపీ తుమ్మల నర్సయ్య,3 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆయన స్వగ్రామమైన నరసయ్య గూడెం అరూరు. గ్రామాలలో ఘనంగా నిర్వహించారు .ఈ రెండు గ్రామాలలో ఉన్న తుమ్మల నర్సయ్య విగ్రహానికి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్,మాట్లాడుతూ తుమ్మల నర్సయ్య సుదీర్ఘంగా కాంగ్రెస్ పార్టీలో ఏళ్ల తరబడి పార్టీ కోసం పని చేసి చివరి ప్రాణం పోయే వరకు కూడా కాంగ్రెస్ పార్టీ జెండాను వదలలేదని వారన్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరిచిపోలేని మని ఆయన ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పనిచేయాలని కోరారు. ఆయన బ్రతికున్నంత కాలం నిరంతరం ప్రజల మధ్యనే ఉండి పార్టీకి నిస్వార్ధంగా సేవలందించాడని ఆయన చేసిన సేవలు ఏనాడు కూడా చెదిరిపోనివని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు ,వలిగొండ సింగల్ విండో చైర్మన్ గరిసె రవి,మత్స్యగిరి గుట్ట చైర్మన్ తుమ్మల శ్రీనివాస్, యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చెరుకు శివయ్య గౌడ్, జిల్లా కిసాన్ సేల్ నాయకులు బండారు నరసింహారెడ్డి, వలిగొండ మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్ధన్ రెడ్డి, వలిగొండ కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, తుమ్మల నరసయ్య సేవాసమితి అధ్యక్షులు ఆవుల సత్యనారాయణ, మత్స్య గిరిగుట్ట ధర్మకర్త తుమ్మల కర్ణాకర్ రెడ్డి.ఆరూరు గ్రామ ఉపసర్పంచ్ గుడ్డటి సత్యనారాయణ, బత్తిని కరుణాకర్,వలిగొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జానకి రాములు, వలిగొండ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైసొల్ల ప్రవీణ్, కొండూరు భాస్కర్, కొండూరు సాయి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొయ్య గురి మధు, మీసాల మచ్చ గిరి , గంగాపురం సతీష్, కాసుల వెంకన్న గౌడ్,వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గుండు దానయ్య, వలిగొండ సింగిల్ విండో వైస్ చైర్మన్ జంగారెడ్డి,ఐటి పాముల రవీంద్ర ,కళ్లెం బాల శంకర్ , మత్స్య గిరి గుట్ట డైరెక్టర్లు రాధారపు రమేష్,కూర వెంకన్న, ఆరూరు మాజీ సర్పంచ్ జినుకల దానయ్య , తుమ్మల, నరసయ్య కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం



**మోత్కూరు, ఆగస్టు 11 ( వార్త వేదిక సూర్య):**
దేశంలో రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ వాటిని నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైయ్యాయని, సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ఆరోపించారు. మంగళవారం మండలంలోని రాగిభావి సిపిఎం పార్టీ గ్రామ శాఖ సమావేశం గ్రామ కమిటీ సభ్యులు ఎన్నం వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ ధరల పెరుగుదల కారణంగా పేదలు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత రంగకార్మికులు, చిన్న ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విద్య, వైద్యం, ఇతర సేవల ఖర్చులు కూడా భారీగా పెరగడంతో ప్రజల జీవనం దుర్భరంగా మారిందన్నారు.ధరల పెరుగుదలను అరికట్టడానికి ప్రభుత్వాలు ఎటువంటి సమర్థవంతమైన చర్యలు చేపట్టడం లేదని, కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే విధానాలను అమలు చేస్తూ సామాన్య ప్రజల ప్రయోజనాలను విస్మరిస్తున్నాయని విమర్శించారు.నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పానుగుల్ల రమేష్, గ్రామ ఉపసర్పంచ్ పానుగుల లక్ష్మి, మెండు శేఖర్ రెడ్డి, ఎన్నం కళమ్మ ,నారబోయిన వెంకటమ్మ, అండాలు తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల బాలుడిపై కోతుల దాడి - తీవ్రగాయాలు



**మోత్కూరు, ఆగస్టు 11 (వార్త వేదిక సూర్య ):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో కోతుల బెడద మరోసారి భయాందోళనకు గురిచేసింది. కొండగడపలోని మండల ప్రాథమికోన్నత పాఠశాలలో 1వ,తరగతి చదువుతున్న ఐదేళ్ల బాలుడు తొంట యశ్వంత్‌పై మంగళవారం కోతులు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. పాఠశాల పరిసరాలల్లో ఉన్న సమయంలో కోతులు విద్యార్థిపై దాడి చేసినట్లు స్థానికులు తెలిపారు. గాయపడిన యశ్వంత్‌ను వెంటనే మోత్కూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించాలని వైద్యులు సూచించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.కొండగడపలో కోతుల బెడద తీవ్రంగా ఉందని, పాఠశాల పరిసరాల్లోనూ కోతులు సంచరిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ సమస్యపై గతంలోనే సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారుల భద్రతకు ముప్పు పొంచి ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు.కోతుల బెడదను తక్షణమే నివారించి పాఠశాల పరిసరాల్లో చిన్నారులకు రక్షణ కల్పించాలని స్థానికులు డిమాండ్ చేశారు.

# పర్యావరణను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**మోత్కూరు, ఆగస్టు 11 ( వార్త వేదిక సూర్య):** పర్యావరణను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దత్తప్ప గూడెం సర్పంచ్ గుండు యాదగిరి పిలుపునిచ్చారు. మంగళవారం హరితహారం లో భాగంగా ఊరకుంట చెరువు కట్ట వద్ద ఈత,ఖర్జూర 500 చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి యాదగిరి, వార్డు సభ్యులు వంగూరు శ్రీకాంత్, గౌడ సంఘం అధ్యక్షులు గుండు నరేష్, స్థానికులు గనగాని లక్ష్మయ్య, గుండు యాదయ్య, గనగాని రమేష్, గుండు సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం



**మోత్కూరు, ఆగస్టు 11 ( వార్త వేదిక సూర్య):** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదమని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు అన్నారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆ పాఠశాలలో క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక దారి దాడుద్యం, మానసిక వికాసం చెందుతుందన్నారు.జీవితంలో విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వాయమ ఉపాధ్యాయులు వెంకటరమణ, ఉపాధ్యాయులు తొర్ర ఉప్పలయ్య,అంజయ్య,ఇండ్ల రాంప్రసాద్, ధర్మారపు వెంకటయ్య, లలిత కుమారి, మంజుల, రవికుమార్, విమలమ్మ,శంకర్,మేకల శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేయాలి



**మోత్కూరు, ఆగస్టు 11 ( వార్త వేదిక సూర్య):** మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజలకు ప్రభుత్వ పాలనలో పారదర్శకత జవాబు దారీతనం కల్పించేందుకు సమాచార హక్కు చట్టం 2005 అవగాహన కల్పించేందుకు బోర్డులను ఏర్పాటు చేయాలని సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షులు బీసు భాషా కోరారు. మంగళవారం ఈ మేరకు తహశీల్దార్ పి జ్యోతి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలను ఈ సమాచార బోర్డులు లేకపోవడంతో ప్రజలకు సరైన అవగాహన లేకపోవడం వల్ల హక్కులను సమర్థవంతంగా వినియోగించుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే ఈ సమాచార బోర్డు ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం మండల ప్రతినిధులు మండల నోముల వెంకన్న,లోడే రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**